


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 13 | మంగళవారం 13 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


## మాజీ సిఎం రోశయ్య సతీమణి కన్నుమూత

### సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది.

## నారావారిపల్లె చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు ఆత్మీయ స్వాగతం..

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి నారావారిపల్లె చేరుకున్న మంత్రి లోకేశ్

రంగంపేట వద్ద తండ్రీకొడుకులకు ఘనస్వాగతం పలికిన నేతలు, ప్రజలు

ఏటా స్వగ్రామంలో సంక్రాంతి వేడుకలు జరుపుకునే నారా, నందమూరి కుటుంబాలు

నాలుగు రోజుల పాటు బంధువులు, గ్రామస్థులతో గడపనున్న కుటుంబ సభ్యులు

పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

2లో



## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి

తెలంగాణకు సుప్రీం ధర్మసనం సూచన

కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

2లో



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు



ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్ధరిస్తాడు

గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

2లో

## ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

### 14మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు

2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఐఎఎస్‌లను బదిలీ చేసింది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

2లో




### ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న

### నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

### అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని

## మిగులు జలాలు వాడుకుంటే తెలంగాణకు నష్టం లేదు



2లో

### ఇరు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు లక్ష్యం

### మంత్రి నిమ్మల రామానాయుడు

తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు. పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు.

## కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు



బీజేపీ కనుసన్నల్లో దుర్మార్గం అంతా సాగుతోంది

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు

2లో

కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం-నల్లమల సాగర్‌పై

## త్వరలో 'ఏపీ లింక్' ప్రాజెక్ట్!



హైవేలు, రైల్వే, ఓడరేవులను అనుసంధానించే భారీ కారిడార్: సీఎం

ఏపీకి అన్ని విధాలా సహకారం

కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకారం

బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెసవేకు గిన్నిస్ రికార్డులు

సత్యసాయి జిల్లాలో అందజేత

వర్చువల్‌గా పాల్గొన్న సీఎం, గడ్కరీ

4 రికార్డులు గర్వకారణం: బాబు

అమరావతి-బెంగళూరు కారిడార్‌గా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి వినతి

వెంటనే అంగీకరించిన కేంద్ర మంత్రి

2లో

రాష్ట్రంలో త్వరలోనే 'ఏపీ లింక్' అనే ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇది జాతీయ రహదారులు, రైల్వేలు, ఓడరేవులు, రాష్ట్ర రహదారులు, విమానాశ్రయాలను అనుసంధానించే గొప్ప లాజిస్టిక్ కారిడార్ అని పేర్కొన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ(బీకేవీ) ఎకనామిక్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణానికి 4 గిన్నిస్ రికార్డులు లభించాయి. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తి మండలం సాతార్లపల్లి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కారిడార్ నిర్మాణ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సీఎండీ జగదీశ్ కదంకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత ప్రవీణ్ పటేల్ చేతుల మీదుగా గిన్నిస్ రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్

## మా ఐదేళ్ల అప్పులు... మీరు 18 నెలల్లో చేశారు



### మావి ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు

### బాబు చేసినవి రూ.3.02 లక్షల కోట్ల అప్పులు

### మాజీమంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు విమర్శలు

2లో

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే దాదాపు అదే స్థాయి అప్పులు చేసిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఆరోపించారు. జగన్ హయాంలో మొత్తం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్ల అప్పులు చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు



అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷–లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## మా ఐదేళ్ల అప్పులు... మీరు 18 నెలల్లో చేశారు

కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు అంటే జగన్ హయాంలో చేసిన అప్పుల్లో దాదాపు 90 శాతం అప్పులను కేవలం ఏడాదిన్నరలోనే చేశారని అన్నారు. జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని చెప్పిన వారు, చంద్రబాబు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అంటూ ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.69 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చిందని, 90 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించగలిగామని అంబటి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చినా, కూటమి ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్' అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అంబటి, ఆయనకు అనేక సామర్థ్యాలు, కళలు ఉన్నాయని ప్రశంసించారు. అయితే పవన్‌ను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేన నేతల నెత్తిన ఎక్కి టీడీపీ నేతలు ఆడుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగుళూరులో ఉంటూ వైఎస్ జగన్.. కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై స్పందించిన అంబటి, జగన్‌కు ఇక్కడే శాశ్వత నివాసం ఉందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల శాశ్వత నివాసాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. మీరు నదీ గర్భంలో ఉన్న ఇంట్లో ఉంటున్నారు అంటూ విమర్శలు చేశారు. జగన్ ప్రతీ వారం రాష్ట్రానికి వచ్చి ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. టీడీపీ నేతలు కడుపు మంటతో మాట్లాడుతున్నారని, జగన్ మాత్రం స్ట్రెయిట్ పాలిటిక్స్ చేస్తారని అన్నారు. డొంక తిరుగుడు రాజకీయాలు జగన్ చేయరని స్పష్టం చేశారు. సత్తెనపల్లిలో ఆరేళ్ల పాటు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించామని, గత ఏడాది కొన్ని పరిస్థితుల వల్ల చేయలేకపోయామని తెలిపారు. ఈ ఏడాది ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని, తమ సంక్రాంతి వేడుకలకు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. మరోవైపు.. దైవాన్ని అడ్డం పెట్టుకుని తుచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జగన్‌ను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ కుట్రలను వెంకటేశ్వర స్వామి కూడా క్షమించడు అంటూ అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మిగులు జలాలు వాడుకుంటే తెలంగాణకు నష్టం లేదు

అందుకే, పోలవరం – నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయని నిమ్మల వెల్లడించారు. పోలవరం ? నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఓ ట్విస్ట్ వచ్చి చేరింది.. సాంకేతిక కారణాల దృష్ట్యా తన పిటిషన్‌ను ఉపసంహరించు కున్నట్టు పేర్కొంది తెలంగాణ ప్రభుత్వం.. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు.. అయితే, పోలవరం– నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం.. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎటువంటి నష్టం లేదని ముందు నుండి మేం చెబుతూనే ఉన్నాం అన్నారు..గత ఐదేళ్లలో గోదావరి వరద నీరు 1,53,000 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసింది.. ఈ సంవత్సరం కూడా 4600 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరం కు ఏ మాదిరిగా అనుమతి ఇచ్చారో.. ఆ విధంగా దిగువన పోలవరం ? నల్లమల సాగర్ కు అనుమతి ఇవ్వమంటున్నాం. పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, మేం అడ్డుకోలేదు అన్నారు.. పోలవరం ? నల్లమల సాగర్ పూర్ఖైతే మన రాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత నీరు మిగిలితే తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందని వ్యాఖ్యానించారు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు..

## మాజీ సిఎం రోశయ్య సతీమణి కన్నుమూత

శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు. రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ.. శివలక్ష్మి తెర వెనకే ఉంటూ కుటుంబాన్ని చక్కదిద్దేవారని బంధుమిత్రులు చెబుతున్నారు.

## కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు

తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తేలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎ÷–లాట్ల దందా తప్ప మరొకటి తెలియదని విమర్శించారు.

## త్వరలో 'ఏపీ లింక్' ప్రాజెక్ట్!

గడ్కరీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ.. "ముంబైలోని పుణేకు చెందిన రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ బిటుమినస్ కాంక్రీటుతో 6 లైన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి, గిన్నిస్ రికార్డును సాధించింది. 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సొంతం చేసుకుంది.ఈ నెల 6–11 తేదీల మధ్య ఏకబిగిన 52 కిమీ మేర ఆరు లైన్ల రోడ్డు నిర్మించారు. 6వ తేదీన 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారుల సంస్థ నిర్మించింది. 10 వేల కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెసవేలు చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరుకు నేరుగా రోడ్డు వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్‌కు 'అమరావతి–బెంగుళూరు కారిడార్'గా పేరు పెట్టాలని కోరుతున్నా." అని అన్నారు. కాగా, గతంలో రహదారి నిర్మాణంలో ఒక ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, ఒక గిన్నిస్ రికార్డును సైతం రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఇదే సంస్థ 4 గిన్నిస్ రికార్డులను సాధించి, తమ రికార్డులను తామే అధిగమించింది.

**నాణ్యతలో రాజీ లేదు: గడ్కరీ** భగవాన్ శ్రీసత్యసాయి ఆశీర్వాదంతో బెంగుళూరు–కడప–విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డులను సాధించగలిగామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. "వరి గడ్డి ద్వారా బిటుమినస్ తయారీకి సంబంధించి కొత్త ఆవిష్కరణ జరిగింది. దానిని ఉపయోగించడంలో ఏపీ కూడా భాగస్వామి కావాలి. రాష్ట్రంలో వరిని ఎక్కువగా పండిస్తున్నందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నైపుణ్యం, ఆవిష్కరణలు, మేథోపరమైన ఆలోచనలు నాణ్యతను పెంచి, వ్యయాన్ని తగ్గించాలి. అదే సమయంలో పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్య రహిత విధానాలు అవలంభించాలి. ఏపీలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనులు వేగంగా చేపట్టేందుకు ఆస్కారం కలిగింది. జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతోంది. రవాణా వ్యయం 9శాతం కంటే తక్కువకు పరిమితమయ్యేలా పని చేయాల్సి ఉంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గడం ద్వారా మెరుగైన ఫలితాలు, వృద్ధిని సాధించేందుకు వీలవుతుంది. బెంగుళూరు–కడప–విజయవాడ మార్గంలో ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనలను ఆమోదించేందుకు మేం సర్వదా సిద్ధం. చంద్రబాబు తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితం చేస్తున్నారు." అని గడ్కరీ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత ప్రవీణ్ పటేల్, ఫెసిలిటేటర్ మిలింద్ వర్లేకర్(లండన్), రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారొథి పాల్గొన్నారు.

## మాజీమంత్రి అప్పల సూర్యనారాయణ కన్నుమూత

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

శ్రీకాకుళం జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ (78) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మంత్రిగా పనిచేశారు. అరసవల్లి లోని తన నివాసంలో బాత్‌రూమ్‌లో కాలు జారి పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన్ని హుటాహుటిన శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్సపొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన కుటుంబం శ్రీకాకుళం రాజకీయాల్లో బలమైన పట్టు కలిగి ఉంది. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గుండ అప్పల సూర్యనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో టీడీపీ తరఫున విజయం సాధించారు. ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా పని చేసిన ఆయన.. టీడీపీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన భార్య గుండ లక్ష్మీదేవి 2014లో శ్రీకాకుళం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదం తర్వాత ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, గాయాల తీవ్రత కారణంగా చికిత్స ఫలించలేదు. టీడీపీ నాయకత్వం, శ్రీకాకుళం జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు సీనియర్ రాజకీయ నేత మృతికి సంతాపం తెలుపుతున్నారు. గుండ అప్పల సూర్యనారాయణ .. శ్రీకాకుళం ప్రాంత అభివృద్ధికి, బీసీ సమాజ ఉద్ధరణలో కీలక పాత్ర పోషించారు. 'మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ మృతి నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన వరుసగా నాలుగు సార్లు శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు రెండుసార్లు మంత్రిగా పని చేశారు. క్రమశిక్షణతో పార్టీ పట్ల అంకిత భావంతో ఆయన చేసిన సేవలు మరువలేనివి. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.

తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

## నారావారిపల్లె చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు ఆత్మీయ స్వాగతం...

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంక్రాంతి సంబరాల కోసం సొంతూరికి చేరుకున్నారు. తన తండ్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో కలిసి చంద్రగిరి మండలం నారావారిపల్లెకు చేరుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు వారు సోమవారం ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా రంగంపేట వద్ద మంత్రి లోకేశ్‌కు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.తమను చూసేందుకు వచ్చిన ప్రతిఒక్కరినీ మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఫోటోలు దిగుతూ ఉత్సాహపరిచారు. ఏటా సంక్రాంతి పండుగను నారా, నందమూరి కుటుంబ సభ్యులు నారావారిపల్లెలోనే జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది. ఈ సంబరాల్లో పాల్గొనేందుకు ఇరు కుటుంబాల సభ్యులు గ్రామానికి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, వారి కుటుంబ సభ్యులు నాలుగు రోజుల పాటు నారావారిపల్లెలోనే బస చేస్తారు. బంధువులు, గ్రామస్థులతో కలిసి పండుగను జరుపుకుంటారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు సమాచారం.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం

విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్ నియమితులయ్యారు. గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి,విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్,తిరుపతి జేసీ, తుడా వైస్ ఛైర్మన్‌గా ఆర్.గోవిందరావు, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్,వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం అయ్యారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మ బదిలీ అయ్యారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియామకం జరిగింది. ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ అయ్యారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ నియమితులయ్యారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోబిక, గిరిజన్ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగానియామకం జరిగింది. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ అయి విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ నియామకం జరిగింది. తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ అయి, పల్నాడు జిల్లా జేసీగా

# రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యం....





**డిఐజి, కర్నూల్ జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**జనవరి 31 వరకు 37 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు..**

**హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ లో పాల్గొన్న... డిఐజి, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ.**

**హెల్మెట్ ధరించడం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం.**

కర్నూలు నంది పత్రిక...... ఈ నెల 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సంధర్భంగా సోమవారం కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు కర్నూలు రవాణా శాఖా , కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ చేపట్టారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శ్రీమతి శాంత కుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగాడిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియాతో మాట్లాడుతూ.... జనవరి 1 నుండి 31 వ వరకు 37 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఈ రోజు కర్నూలు రవాణా శాఖ , కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహనకు హెల్మెట్ ర్యాలీ నిర్వహిస్తున్నారన్నారు. హెల్మెట్ ర్యాలీ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించే విధంగా నో హెల్మెట్ -- నో పెట్రోల్ అని కూడా పెట్రోల్ బంకుల దగ్గర బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి , మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. 60 నుండి 70 శాతం మరణాల్లో ద్విచక్ర వాహన బాధితులే ఎక్కువగా ఉన్నారన్నారు. హెల్మెట్లు ధరించి ప్రయాణం చేస్తే మరణాల సంఖ్యను తగ్గించవచ్చున్నారు.జరిమానాలు విధిస్తారనే ది కాకుండా వ్యక్తిగత భద్రత , రక్షణ పరంగా హెల్మెట్లు భాధ్యతగా ధరిస్తే ప్రాణ నష్టం అనేది ఉండదన్నారు.మీ పై ఆధారపడిన కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జీ ఑ సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ భాధ్యతగా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు ఖచ్చితంగా తలకు హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్రవాహనదారులకు తలకు గాయాలు కావడం వలనే ఎక్కువగా మరణాలు జరుగుతున్నాయన్నారు. తలకు హెల్మెట్ ధరించడం వలన మనకు రక్షణ గా ఉంటుందన్నారు. మనపై ఆధారపడిన కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు. చట్ట ప్రకారం మరియు సామాజికంగా వ్యక్తిగత బాధ్యతతో ప్రతి ఒక్కరూ ఉండాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జీ ఑ సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి ,

డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శాంత కుమారి , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , ఆర్టీవో ఇన్ చార్జ్ మల్లికార్జున, సిఐలు మన్సురుద్దీన్, మధుసుధన్ రావు, పార్ధసారధి, ఆర్ ఐలు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, ఆయా షోరూం యువకులు పాల్గొన్నారు.





## స్వామి వివేకానంద స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన...ఎంపీ బస్తిపాటి నాగరాజు





కర్నూలు నంది పత్రిక..... స్వామి వివేకానంద స్ఫూర్తితో సీ.ఎం చంద్రబాబు పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నగరంలోని రాజ్ విహార్ సర్కిల్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పాణ్యం ఎం.ఎల్.ఎ గౌరు చరితా తో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు...యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో సెట్కూరు సీ.ఈ.ఓ డాక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు..

## దేశ ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



నంద్యాల ప్రతినిధి. జనవరి 12 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సమస్యలను స్పందన కార్యక్రమం లో కలెక్టర్ లేని కారణం గా అక్కడ ఉన్న అధికారులు అయిన డిఆర్ఓ కు జిల్లా ప్రధాన కార్యదర్శి జనతా వారధి కన్వీనర్ కశెట్టి చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కో కన్వీనర్ పసపుల రవీంద్ర, చాందిని, గోస్పాడు మండల అధ్యక్షులు తల్లారి మధు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బేక్కం నాగేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి కూరకు భరత్, జిల్లా కోశాధికారి పసపుల శివ సాయి, యూవ మోర్చా వంశీ, మల్లికార్జున వినతి పత్రాలు అందేశారు.వికలాంగుని పింక్షన్ కొరకు, సింగల్ ఉమెన్ సమస్య, భూ సమస్య, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు, అన్ని జిల్లా కేంద్రాలలో దేశ ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేయాలి అని అధికారులను




# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 72 ఫిర్యాదులు.**



కర్నూలు నంది పత్రిక..... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 72 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) హైదరాబాద్ మియాపూర్ కు చెందిన కొరటాని శివ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ . 4 లక్షలు తీసుకొని, జాబ్ ఆఫర్ లెటర్స్ ఇచ్చి మోసం చేశాడని ఆదోని, ఎన్జీవో కాలనీకి చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు.

2) మామిదలపాడు దగ్గర ప్లాట్లు ఇప్పిస్తామని చెప్పి నరసింహులు అనే వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ సి. క్యాంపుకు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు. 3) బెంగళూరులోని బజ్వార్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆన్లైన్ లో పరిచయం చేసుకొని రూ. 2,80,000 తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు , ప్రకాష్ నగర్ కు చెందిన మహిమ కుమార్ ఫిర్యాదు చేశారు. 4) ఫేస్బుక్లో వీడియోలు చూస్తుంటే రాచైల్డ్ ప్రొడక్షన్ కంపెనీలో ఇన్వెస్ట్మెంట్ చేస్తే ఒక వారం కి పెట్టిన డబ్బులు డబల్ అవుతుందని తెలియజేశారు. నేను నమ్మి రూ. 18,500 ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయానని, ఫ్రాడ్ ఇన్వెస్ట్మెంట్ అని తెలిసిందని రికవరీ చేయాలని కర్నూల్ , మించిన్ బజారుకు చెందిన నాగార్జున ఫిర్యాదు చేశారు. 5) కర్నూలు, ఉల్చాల రోడ్డులో ఉన్న భ్రమరాంబ లేఔట్ లోని మా స్థలంలో గుడిసె వేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం, నగరూరు గ్రామానికి చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి జె. బాబు ప్రసాద్, సిఐలు శివ శంకర్, శ్రీనివాస నాయక్, విజయలక్ష్మీ లు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వామి వివేకానంద గారి జయంతి వేడుకలు

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.వెంకటేశ్వర్లు**



కర్నూలు నంది పత్రిక...... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత లక్ష్యసాధనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెథలజీ హెచ్.ఓ.డి డా. బాలేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శైలజా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శహనాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

**నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 21 అర్జీలు**

కర్నూలు నంది పత్రిక..... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్వీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 21 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణ మూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి

**ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు పునరావృతం కాకూడదు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 12 నంది పత్రిక** సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 211 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో పీజీఆర్ఎస్ ద్వారా 158 అర్జీలు, రెవెన్యూ క్లినిక్ ద్వారా 53 అర్జీలు రావడం జరిగింది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంమే ధ్యేయముగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా సమస్యల పరిష్కారం ఉండాలన్నారు. అర్జీదారుడు పి జి ఆర్ ఎస్ లో చేసుకున్న దరఖాస్తును ఆమోదించిన లేక తిరస్కరించిన సంబంధిత పిటిషన్ దారుడుతో మాట్లాడి కారణం తెలపాలి లేదా ఎండార్స్మెంట్ ఇవ్వాలి అన్నారు. అలా చేయకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పిటిషన్ క్లోజ్ చేయకూడదన్నారు. దీనిపై జిల్లా అధికారులు సంబంధిత డివిజన్ మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొనిఅర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో కొన్ని ఈ విధముగా ఉన్న పాలకొల్లు మండలం వెలివెల గ్రామం గుమ్మాపు వెంకన్న తన రెండవ కుమారుడు ఆస్తిని తన పేరును వ్రాయమని మానసికంగా హింసిస్తూ దౌర్జన్యం చేస్తున్నాడు చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని కోరారు. పెనుమంట్ర మండలం మాముడూరు గ్రామం చిట్టిమల్లగరువు, పంపన కృష్ణ, నివాస గృహాలు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో విపరీతమైన పిచ్చి మొక్కలు పెరిగి పాములు సంచరిస్తున్నాయి వాటి వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామం నందమూరి వెంకటరత్నం 61 సంవత్సరాలు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.



వీరవాసరం మండలం తోకలపూడి గ్రామం చామా వెంకటేశ్వరరావు సరిహద్దు స్థలంలో ఉన్న కొబ్బరి చెట్టు తన ఇంటి పైకి వాలి కొబ్బరికాయలు , ఆకులు పడటం వల్ల డాబా స్లాబు బీటలు పడుతున్నది గ్రామ సచివాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు స్లాబు పాడవడం వలన నష్టం జరుగుచున్నది, చర్యలు తీసుకుని చెట్టును తీసివేయాలని కోరారు.5) భీమవరం మున్సిపాలిటీ ప్రకాష్ నగర్, మన్నే సీతామాలక్ష్మి కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాను ఏటువంటి ఆదాయము లేదు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పీల్లేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 12 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, ఆరు మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అనిల్ కోరారు. చింతకాయల వీధిలోని మా ఇంటిపైకి చెట్టు వాలిపోయి ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, కైకల చెరువు, కోర్లగుంట ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజి కాలువల లీకేజీ అరికట్టాలని, కూరపాతీ రామచంద్ర నగర్ లో తెలుగుగంగ నీరు సరఫరా చేయాలని, డి. ఆర్. మహల్ రోడ్డులో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, కొరమేనుగుంట లో సి.సి. రోడ్లు ఏర్పాటు చేసి, తెలుగుగంగ నీరు సరఫరా చేయాలని, శ్రవణం వద్ద కాలువ నిర్మించాలని, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, శాంతినగర్ పార్కు ఓపెన్ చేసి, వాకింగ్ ట్రాక్ వద్ద దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఒక వరం



**టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం , జనవరి 12,** ప్రతి నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిదని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో 9 వ విడత కింద నియోజకవర్గంలోని 81 మంది రూ. 43,96,022 మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , టీడీపీ యువనేత ఎన్. రాకేశ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో ఇప్పటి వరకు 250 మంది లబ్ధిదారులకు రూ. 1,59,44,626 ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం , మాధవరం రెడ్డి సోదరులు మీకు అండగా ఉంటామని. మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ మీ వెంటనే ఉంటాను అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కొంతమంది కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నిధులు విడుదల చేయడం లేదని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని , ప్రజలు అలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు.కోసిగి మండలానికి చెందిన38 మంది లబ్ధిదారులకు రూ. 12,31,536, కౌతాళం మండలానికి చెందిన24 మంది లబ్ధిదారులకు రూ. 17,39,008, మంత్రాలయం మండలానికి చెందిన10 మంది లబ్ధిదారులకు రూ. 9,05,452 పెద్దకడబూర్ మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 5,14,626 సీఎం సహాయ నిధి చెక్కులు అందిచడం జరిగిందన్నారు. మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు ఎస్ఎం గోపాల్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ , సతీష్ నాయుడు, మూత్తురెడ్డి,రామిరెడ్డి,అడివప్ప గౌడ్, , బసలదొడ్డి ఈరణ్ణ, మల్లికార్జున, సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు,బోయ మారెప్ప,అయ్యన్న, నర్సారెడ్డి,రాజానందు,హరివిలి వీరేష్, గిరి,ముకన్న,నాగిరెడ్డి, డిసి తిమ్మప్ప , మంగళి మల్లికార్జున , నాలుగు మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంఘమిత్ర కేంద్రానికి స్టీల్ ప్లేట్లు అందజేసిన లయన్స్ క్లబ్

**స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నిర్వహణ**

**నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో.**



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 12 ( నంది పత్రిక )** సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంఘమిత్ర బాలుర ఆవాస గృహానికి నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 120 స్టీల్ ప్లేట్లు అందజేయడం జరిగింది.

నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి ,మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొని 10 వేల రూపాయల విలువ చేసే 120 స్టీల్ ప్లేట్లు సంఘమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంక్ కు విరాళంగా అందజేయడం జరిగింది. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ సంఘమిత్ర సేవా కార్యక్రమాలను కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరు సుదర్శనం శెట్టి మనవడి వివాహ సందర్భంగా విరాళంగా ఇచ్చిన లక్ష రూపాయల తో ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ తరఫున పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.

సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని, ఫంక్షన్లకు స్టీల్ ప్లేట్లు ,గ్లాసులు ఉచితంగా వాడుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, కోశాధికారి అమిదేల జనార్ధన్, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి,సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు కోశాధికారి సముద్రాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు రమణయ్య గౌడ్ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక)** జనవరి 12 కుప్పం నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో గల సామగుట్టపల్లి సిబ్బందులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సచివాలయ కార్యాలయ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది సమయపాలన పాటించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సామ గుట్టపల్లి లో ఉన్న సచివాలయ సిబ్బందులపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సామ గుట్టపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## రేపు టిడ్కో లబ్దిదారులకు గృహాల అప్పగింత

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**239, 240, 241 బ్లాకుల్లో 144 గృహాలు సిద్ధం**





**కర్నూలు నంది పత్రిక......** జగన్నాథగట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను లబ్దిదారులకు మంగళవారం అప్పగించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆయన టిడ్కో గృహాల్లో పూర్తైన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన పేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎన్టీఆర్ కాలనీలో 976 టిడ్కో గృహాలు అప్పగించాల్సి ఉండగా, వాటిలో తొలి దశలో ఇప్పటికే 187 గృహాలు లబ్దిదారులకు అందించామని, ప్రస్తుతం 239, 240, 241 బ్లాకుల్లో 144 గృహాలను అప్పగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా గృహాల అప్పగింత జరగనున్నట్లు తెలిపారు.టిడ్కో గృహాల నిర్మాణాలు అత్యుత్తమ నాణ్యతతో, కొత్త సాంకేతికతతో చేపట్టినట్లు తెలిపారు. రవాణా సౌకర్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు ఇప్పటికే కల్పించామని చెప్పారు. లబ్దిదారులు వెంటనే ఇళ్లలో నివాసం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన గృహాలను కూడా పనులు పూర్తయ్యే క్రమంలో దశలవారీగా అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ అర్జీల పై నాణ్యతతో, గడువులోపు పరిష్కరించాలి

**గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి**



**కర్నూలు, నంది పత్రిక.....**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ – – పి.జి.ఆర్.ఎస్) ద్వారా వచ్చిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి కోరారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతిపత్రాలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ... ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని సూచించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని, అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో మొత్తం 353 దరఖాస్తులు రాగా, రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించిన 215 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, అధికారులు పాల్గొన్నారు .

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మర్యాదపూర్వక కలిసిన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె.శివ పార్వతి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 12 నంది పత్రిక** ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.శివ పార్వతి సోమవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కె.శివ పార్వతి కి అభినందనలు తెలిపారు. వీరు రాష్ట్ర ముఖ్య ప్రణాళిక కార్యాలయం నుండి బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంలో అసిస్టెంట్ డైరెక్టర్ కంటిపూడి శ్రీనివాసరావు ఉన్నారు.

# మంత్రాలయంలో టీడీపీ పార్టీనిబలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలి

**కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ**



**మంత్రాలయం , జనవరి 12,–** మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీనిమరింత బలంగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ మంత్రాలయం టీడీపీ ముఖ్య నాయకులకు సూచించారు. సోమవారం మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై ఆయన తో విస్తృతంగా చర్చించారు. మంత్రాలయం లో టీడీపీని మరింత బలంగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలన్న దిశ గా అభిప్రాయాలను సేకరించారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ కు , టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి కి మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి కి టీడీపీ నాయకులు శాలువా కప్పి , పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 2026లోనూ ఉత్తమ ఫలితాలే సాధిద్దాం







**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో బెస్ట్ రిజల్ట్స్**

**పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం ఏపీ**

**16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ**

**విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.1.19 తగ్గించటం లక్ష్యం**

**ఈ ఏడాదిలోనే ల్యాండ్ రికార్డుల పూర్తి ప్రక్షాళన**

**వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ సమర్ధ వినియోగంతో కమ్యూనిటీ ఆస్తుల పెరుగుదల**

**గత పాలకులది తిరుమల పవిత్రను దెబ్బతీసే కుట్ర**

**తిరుమలలో మద్యం బాటిళ్లు పెట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు**

**మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు**

అమరావతి,నంది పత్రిక ....సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. 2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు.

**సంక్షేమ పాలనకు మరొక మైలురాయి** గత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు. 'తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశాం. స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారు. దీని కోసం ఇప్పటి వరకూ రూ.1114 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశాం. దీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం. దీనికి రూ.2684 కోట్లు వ్యయం చేశాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమంలో కొత్తమైలు రాయిని సాధించాం. 70 వరకూ పెద్ద పథకాలు, కార్యక్రమాలు, పనులు చేశాం. సంక్షేమ పాలనలో మరో మైలురాయిని దాటాం' అని సీఎం అన్నారు.

**పోలవరం పూర్తైతే ఏ రాష్ట్రమూ పోటీ పడలేదు** గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారని ఎగతాళి చేశారని, కానీ ఇదొక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. 'పోలవరం అత్యద్భుతమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్ధంగా వినియోగించుకోవచ్చు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తాం' అని అన్నారు.

**త్వరలో భోగాపురం విమానాశ్రయం జాతికి అంకితం** విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్ల రాబట్టి కాపాడుకున్నామని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్ ను నిలబెట్టి తీరుతామని ఉద్ఘాటించారు. 'దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. పెట్టుబడులకు డెస్టినేషన్ గా ఆంధ్రప్రదేశ్ మారింది. సీఐఐ ద్వారా చేసుకున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎస్ఐపీబీ ద్వారా 8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చాం. వీటి ద్వారా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభుత్వ విభాగాలను అభినందిస్తున్నాను. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరను గణనీయంగా తగ్గించగలిగాం. భవిష్యత్తులో రూ.1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిజర్వాయర్‌లలోనూ 970 టీఎంసీలను నింపగలిగాం. రాయలసీమలోనూ పెద్ద ఎత్తున నీటిని నిలిపాం' అని అన్నారు.

**కమ్యూనిటీ ఆస్తులు పెరుగుతాయి** 12 శాతానికి పైగా గత ఏడాది వృద్ధి సాధించామని, ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించామని సీఎం చంద్రబాబు అన్నారు. మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు. దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం. అలాగే పౌర సేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026లో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చు. పట్టా దారు పాస్ పుస్తకాలను రాజ ముద్రతో జారీ చేస్తున్నాం. గతంలో ఫోటోలు వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాం. గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. రిజిస్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టెక్నాలజీ వినియోగించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తాం. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టాన్ని సమర్ధంగా వినియోగించుకోవాలి. తద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**దేవుడితో రాజకీయాలు బాధాకరం** దేశంలో 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభమైందని, ఇవాళ గిన్నీస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం జరుగుతోందని చంద్రబాబు అన్నారు. చేసిన పనులు సమర్ధంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యమన్నారు. 'కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకం. అలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. పరకా మణిలో దొంగతనం జరిగితే సమర్ధించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్లను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. దేవుడితో కూడా రాజకీయం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## రంగ వల్లులతో సంక్రాంతి శోభ -విశ్వ హిందూ పరిషత్

**విశ్వ హిందూ పరిషత్ మాతృ శక్తి విభాగం**



నంద్యాల ప్రతినిధి. జనవరి 12 . (నంది పత్రిక ):నంద్యాల వారి ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ యార్డు నందు సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 92 మంది మహిళలు ముగ్గులు వేశారు. విజేతలైనటువంటి వారికి మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లెల్ల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు, కంభం సుధా రెడ్డి స్కూల్ అసిస్టెంట్ మరియు న్యాయ నిర్ణేతగా డాక్టర్ లలితా సరస్వతి - జిల్లా మాతృశక్తి సహ సంయోజిక, కంభం సుధారెడ్డి వ్యవహరించారు. సఖి జువెలరీ అధినేత నరేంద్ర పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు.వినూత్నంగా మహిళలచే కోలాట నృత్య ప్రదర్శన అత్యద్భుతంగా నిర్వహించామని విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కాల్వ శేష సాయి మురళీధర్ రెడ్డి ,సిరిగిరి కృష్ణ, నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భరత్ కుమార్, పాల్గొన్నారు.







## జాతీయ యువ దినోత్సవం సందర్భంగా వర్క్ షాప్



కర్నూలు నంది పత్రిక ....... జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, సోమవారం నాడు కర్నూలు జిల్లా కోర్టు నందు గల న్యాయ సేవ సదన్ నందు డ్రగ్స్ రహిత భారతదేశంపై వర్క్ షాప్ నిర్వహించారు. పుల్లయ్య కాలేజీ విద్యార్థులకు,ప్యారా లీగల్ వాలంటీర్లకుమరియు ప్యానల్ న్యాయవాదులకు మాదకద్రవ్యాల వినియోగం వలన యువతకు జరిగే దుష్ప్రభావాలపై ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నందు జడ్జిగారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన యువతకు కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు,సామాజిక దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జాతీయ యువ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తారీఖు నుండి 12వ తేదీ వరకు స్కూల్స్, హాస్టల్స్ మరియు కాలేజీల నందు అనేక న్యాయ విజ్ఞాన సదస్సులు చేసి యువతకు మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలను గురించి వివరించా మని తెలిపారు. జనవరి 12వ తేదీ వివేకానందుని జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేశారు. వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని యువత జీవితంలో అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. న్యాయవాది గీతామాధురి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్. 1933 మరియు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. "డ్రగ్స్ వద్దు -జీవితమే ముద్దు"అనే ప్రతిజ్ఞను విద్యార్థులు చేత చేపించారు.అనంతరం పుల్లయ్య విద్యాసంస్థల అధినేత పుల్లయ్య మాట్లాడుతూ నేటి యువతే దేశానికి పట్టుకొమ్మలని యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా సమాజం కోసం పాటుపడాలని కోరారు.యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సదస్సులో పుల్లయ్య కాలేజీ విద్యార్థులు, ప్యారా లీగల్ వాలంటీర్స్,ప్యానెల్ లాయర్స్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్



బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 12: బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా --న్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులతో సోమవారం జూమ్ మీటింగ్ "ర్వహించారు. మేరే పంచాయతీ మేరే దరోహర్ రూరల్ హెరిటేజ్ కార్యక్రమం పై జిల్లా అధికారులు సమావేశా"న "ర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రాచీన కళలు,ఆటలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రాచీన కట్టడాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,జాతరలు, సంప్రదాయ పండుగలు జరుగుతూ --ంటాయ" అధికారులు పేం=క్నారు ఈ నేపథ్యంలో వాటి గురించి ఈ నెల 17 నుండి 24వ తేదీ వరక" డాక"్యమెంటేషన్ రూపంలో అనగా ఫోటోలు,వీ

## స్వామి వివేకానందను దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.

**స్వామి వివేకానందుడు ఆదర్శప్రాయుడు.**

**జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు**

కర్నూలు నంది పత్రిక..... స్వామి వివేకానందుడి మాటలు తారకమంత్రంగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు అన్నారు. సోమవారం స్వామి వివేకానందుని 163వ జయంతిని పురస్కరించుకొని కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు జనసేన సైనికులు రక్తదాన కార్యక్రమం నిర్వహించారుఅబశ్రీశ్రీ. అనంతరం కర్నూల్ నగరం రాజ్ విహార్ కూడలిలో గల స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింత సురేష్ బాబు మాట్లాడుతూ వివేకానందుడు చిన్న వయసులో పాశ్చాత్య దేశాలలో స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు చేశారన్నారు. ఆయన ప్రసంగానికి మంత్రముగ్ధులైన విదేశీయులు వివేకానంద లాంటి వారు భారతదేశంలో ఉన్నారా అని ఆశ్చర్యపోయేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్ , జనసేన పార్టీ జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ లక్ష్మి కాంత్ రెడ్డి, కొండల్, సుధాకర్, షబ్బీర్, నాగరాజు, రవి, రాజగోపాల్ పాల్గొన్నారు.



## కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం

**సీఎస్సార్ కింద రూ.20 లక్షల చెక్కు అందించిన అర్సెలర్ మిట్టల్ గ్రీన్ ఎనర్జీ సంస్థ**




కర్నూలు, నంది పత్రిక.....కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.అర్సెలర్ మిట్టల్ గ్రీన్ ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=--ూ4) కింద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, చిన్నటేకూరు మరియు ఓర్వకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు రూ. 20 లక్షల చెక్కును సోమవారం కలెక్టరేట్ లో అర్సెలర్ మిట్టల్ గ్రీన్ ఎనర్జీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ప్రాజెక్ట్ హెడ్ కోఆర్డినేటర్ శ్రీధర్ పరవాడ తదితరులు జిల్లా కలెక్టర్ కు అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అర్సెలర్ మిట్టల్ గ్రీన్ ఎనర్జీ సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు.. పరిశ్రమలు, ఇతర కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా తమ వంతు సహకారాన్ని అందించి జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ప్రాజెక్ట్ హెడ్ కోఆర్డినేటర్ శ్రీధర్ పరవాడతో పాటు సిపిఓ భారతి, సంస్థ ప్రతినిధులు లక్ష్మీకాంత్, కిరణ్ గుర్రం పాల్గొన్నారు.

## జనవరి 15న స్టాక్ మార్కెట్ల మూసివేత...

మహారాష్ట్రలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లకు జనవరి 15న సెలవు ప్రకటించారు. ఆ రోజు ట్రేడింగ్ జరగదని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సోమవారం వేర్వేరు ప్రకటనల్లో స్పష్టం చేశాయి.బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) సహా రాష్ట్రంలోని 29 మున్సిపల్ కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్-1881 కింద ఆ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది. దీనివల్ల బ్యాంకులు కూడా పనిచేయవు. ఈ కారణంగా ట్రేడింగ్, సెటిల్మెంట్ కార్యకలాపాలను నిలిపివేయాలని ఎక్స్ఛేంజీలు నిర్ణయించాయి. జనవరి 15న ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్, కమోడిటీ డెరివేటివ్స్ సహా ఏ విభాగంలోనూ ట్రేడింగ్ ఉండదని బీఎస్ఈ తన సర్క్యులర్‌లో తెలిపింది. అలాగే, జనవరి 15న ముగియాల్సిన డెరివేటివ్ కాంట్రాక్టుల గడువును ఒక రోజు ముందుకు జరిపి, జనవరి 14నే ముగిస్తామని వెల్లడించింది.

## కొనేటమ్మ పల్లె గ్రామంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు.

**గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన సర్పంచ్ దామోదర్ రెడ్డి.**



నందికొట్కూరు జనవరి 12 ( నంది పత్రిక)స్వచ్ఛ సంక్రాంతి పండుగ సందర్భంగా కోనేటమ్మ పల్లె గ్రామపంచాయతీలో సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మాజీ ఎంపీటీసీ మెంబర్, వెంకటేష్, వెంకటరామిరెడ్డి సమక్షంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పెద్దలకంటే చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ పోటీలలో మొత్తం 17 మంది పాల్గొన్నా అందులో 13 మంది పిల్లలు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతిగా మరియమ్మ 1516 రూపాయలు లను బహుమానంగా సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. రెండవ బహుమతి వర్ణిక అండ్ గ్రూప్, మూడవ బహుమతి సరస్వతి, నాలుగవది చైత్ర ఐదవది బహుమతు గెల్చుకున్నారు. అతి చిన్న వయసులోనే పోటీలో పాల్గొనాలనే ఉత్సాహమును ప్రోత్సహించేందుకు పాల్గొన్న ప్రతి చిన్న పిల్లలకు బహుమానంగా స్టీలు ట్రే లు అందించారు. శ్రీలత, దివ్య, అమూల్య సలోమి నిర్మల అవంతిక మణికుమారి జ్యోతి ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను సర్పంచ్ మరియు గ్రామ పెద్దల అభినందించారు. కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ బోరెల్లి ప్రకాశం, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# పుట్టుకతో వచ్చే లోపాలను అరికడుదాం ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిద్దాం

## డాక్టర్ నిఖిల్ తెన్నేటి



**కర్నూలు నంది పత్రిక.......**చీఫ్ నియోనాటాలజిస్ట్ నియోనాటాలజీ విభాగాధిపతికిమ్స్ కడల్స్, సీతమ్మధార జనవరి నెలను జాతీయ జన్మ లోపాల నివారణ నెలగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలను ప్రభావితం చేసే జన్మజనిత లోపాలపై అవగాహన పెంచే కీలక సమయం ఇది. ఈ ఏడాది థీమ్ "ప్రతి ప్రయాణం ముఖ్యం" పిల్లలు ఆరోగ్య సవాళ్లతో పుట్టినా లేకపోయినా, ప్రారంభం నుంచే అందే సరైన సంరక్షణ, మద్దతు, వైద్యచికిత్సలపై వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఈ సందేశం గుర్తుచేస్తోంది.పుట్టుకతో వచ్చే లోపాలు అనేవి పుట్టుకతోనే ఉండే శారీరక మార్పులు. ఇవి గుండె, మెదడు, కాళ్లు వంటి శరీరంలోని ఏ భాగాన్నైనా ప్రభావితం చేయవచ్చు. కొన్ని లోపాలు జన్యుపరమైనవిగా నివారించలేనివైనా, చాలా వరకు ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో గుర్తింపు, ఆధునిక వైద్యచికిత్సలతో నివారించవచ్చు లేదా సమర్థంగా నిర్వహించవచ్చు.

**నివారణే కీలకం** అన్ని పరిస్థితులను నియంత్రించలేకపోయినా, గర్భధారణకు ముందు మరియు గర్భధారణ సమయంలో తీసుకునే జాగ్రత్తలు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయి. ముఖ్యమైన అంశాలు ఇవి: ఫోలిక్ యాసిడ్ అత్యవసరం: రోజుకు 400 మైక్రోగ్రాముల (ఎమ్స్త్ర) ఫోలిక్ యాసిడ్‌ను గర్భధారణకు కనీసం ఒక నెల ముందే ప్రారంభించడం ద్వారా మెదడు, వెన్నుపాము లోపాలు (న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్) నివారించవచ్చు.టీకాలు: రుబెల్లా, ఫ్లూ వంటి టీకాలు తల్లి తీసుకోవడం ద్వారా తీవ్ర లోపాలకు దారితీసే సంక్రమణల నుంచి రక్షించవచ్చు.దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు గర్భధారణకు ముందు నుంచే కట్టుదిట్టంగా నియంత్రణలో ఉండాలి.హానికర పదార్థాలకు దూరం: మద్యం, పొగాకు, మత్తుపదార్థాలు గర్భధారణ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సురక్షితం కాదు. వీటిని పూర్తిగా నివారించాలి.నియమిత గర్భసంరక్షణ: క్రమమైన పరీక్షలతో సమస్యలను తొందరగా గుర్తించి, పుట్టకముందే జీవరక్షక చర్యలను ప్రణాళిక చేయవచ్చు.కిమ్స్ కడల్స్‌లో ఆధునిక చికిత్సలతో ఆశ.పుట్టుకలో వచ్చిన లోపాలను గుర్తించినా ప్రయాణం అక్కడితో ఆగిపోదు. అది ప్రత్యేక సంరక్షణ అవసరమైన కొత్త దారిలో కొనసాగుతుంది. కిమ్స్ కడల్స్ లో ఇటువంటి కుటుంబాలకు ప్రపంచస్థాయి క్వాటర్నరీ కేర్ అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం.శిశువుకు జన్మజనిత లోపం ఉందని తెలిసినప్పుడు తల్లిదండ్రులకు కలిగే ఆందోళనను మేము అర్థం చేసుకుంటాం. అందుకే అత్యంత సంక్లిష్ట కేసులకూ సమగ్ర చికిత్స వ్యవస్థను అందుబాటులో ఉంచాం: నవజాత శిశువులు ఁ పిల్లల కార్డియాక్ నైపుణ్యం: పుట్టుకతో వచ్చే లోపాల్లో గుండె లోపాలు సాధారణం. నూతన శిశువులకు సంక్లిష్ట గుండె శస్త్రచికిత్సలు, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ విధానాలు నిర్వహించేందుకు ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి.అధునాతన పిల్లల శస్త్రచికిత్సలు: జీర్ణకోశ లోపాలు నుంచి క్లిష్ట నిర్మాణ లోపాల వరకు, పుట్టిన వెంటనే ప్రాణాలను కాపాడే శస్త్రచికిత్సలు 24/7 అందుబాటులో ఉన్నాయి.

లెవల్--×ం ఎన్‌ఐసీయూ: హై-ఫ్రీక్వెన్సీ వెంటిలేషన్, నైట్రిక్ ఆక్సైడ్ థెరపీ, టోటల్ పేరెంటరల్ న్యూట్రిషన్ వంటి అత్యాధునిక మద్దతుతో తీవ్ర అస్వస్థతలో ఉన్న నూతన శిశువులకు సంరక్షణ.ఫీటల్ మెడిసిన్ ఁ జన్యు కౌన్సెలింగ్: గర్భధారణ దశలోనే లోపాలను గుర్తించి, బహుశాఖ బృందంతో కలిసి ప్రసవం మరియు పుట్టిన వెంటనే చికిత్సను ఖచ్చితంగా ప్రణాళిక చేయడం.అందరి బాధ్యతఈ నెలలో గర్భిణీ మహిళలకు సరైన సమాచారం, సంరక్షణ అందించేందుకు మనమంతా కలిసి ముందుకు రావాలి. నివారణే తొలి అడుగు. అయితే ప్రత్యేక అవసరాలతో పుట్టిన శిశువులకు ఆధునిక వైద్యచికిత్సలు ఒక క్లిష్ట నిర్ధారణను జీవన పోరాటం, విజయగాథగా మార్చగలవు. కిమ్స్ కడల్స్ తో ప్రతి చిన్నారి ప్రయాణంలో భాగస్వాములమవడం మాకు గర్వకారణం, ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితానికి ఉత్తమ అవకాశాన్ని కల్పించడమే మా సంకల్పం.

## భాష్యం మధు ను పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు



**మహానంది జనవరి 12 (నంది పత్రిక):-** ఉమ్మడి కర్నూలు జిల్లా రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ భాష్యం మధును ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు పరామర్శించారు.ఇటీవల మధు తండ్రి భాష్యం రాముడు అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విషయం తెలుసుకున్న ఐవీ సుబ్బారావు సోమవారం మధు నివాసానికి వెళ్లారు.మధును పరామర్శించి ధైర్యం చెప్పారు. తమంత అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని చెప్పారు.ఆయన వెంట ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ.కొండప్ప,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖండే శ్యాం సుందర్ లాల్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్. రాజు, ఆంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి,మహానంది నాయకులు గంగిశెట్టి జనార్ధన్, పిక్కిలి శివ శంకర్ నాయుడు,సురేష్ గౌడ్,వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు



**శ్రీశైలం జనవరి 12 (నంది పత్రిక)** జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,72,50,251/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 21 రోజులలో ( 22.12.2025 నుండి 11.01.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 158 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 460 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 1570 -- యుఎస్ఏ డాలర్లు, 180 -- యు.ఎ.ఇ దిర్హమ్స్, 1- కువైట్ దినార్, 5 - సౌదీరియాల్స్, 17 - సింగపూర్ డాలర్లు, 10 -- కెనడా డాలర్లు, 65 - ఇంగ్లాండు ఫౌండ్స్ , 11 - మలేషియా రింగిట్స్, 12510 - ఓమన్ బైసా, 50 - ఆస్ట్రేలియా డాలర్లు, 8 -- ఈరోస్, 5 -- ఐర్లాండ్, 1500 -- మయన్మార్, 10,000 - ఫ్రాన్స్ , 50 -- ఫిలిప్పీన్ , 2000 -- వియత్నామ్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ.వి. రమణ, శ్రీ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతి సందర్భంగా కేవలం ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు.. ప్రారంభించారు ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక కార్యకర్త గోళ్ళ రాజేష్..





### టెక్కే మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు చిన్న హుస్సేన్ సాహెబ్ మొదటగా జొన్న రొట్టె పప్పును తన చేతుల మీదుగా ప్రజలకు అందించారు..

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 12 ( నంది పత్రిక )** పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సంఘమిత్ర బాలుర గృహం ప్రక్కన సలీం నగర్ వెళ్ళే మార్గ మధ్యలో ఏర్పాటు చేసిన పేద ప్రజల కోసం పేదల పెద్దన్నలా గోళ్ల రాజేష్ ఒక రూపాయికే పుల్కాలు,కర్రీ తో పాటు ఒక్క రూపాయికే వెజిటేబుల్ పలావ్,కర్రి ప్రజలకు నిరంతరాయంగా అందిస్తున్నారు. ఈరోజు సంక్రాంతి పండుగ సందర్భంగా కేవలం ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టేక్కే మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు బీ.సి.హుస్సేన్ సాహెబ్ ప్రజలకు రొట్టె పప్పు ను అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బీ.సి. చిన్న హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేద ప్రజలందరికీ నిజంగానే పేదల పెద్దన్నగా ప్రజలందరికీ ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు, ఆర్థిక సహకారాలు మరోవైపు కౌలు రైతులకు ఆర్థికంగా ఆదుకున్నారని, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 2000 రూపాయలు ప్రకారం రెండు విడుతలు అందించడం చాలా గొప్ప కార్యక్రమం అని నిరుద్యోగ యువతకు ఆత్మ సైన్యాన్ని అందించి ప్రతినెల 2000 రూపాయలు అందించడం చాలా గొప్ప అభినందించ దగ్గ కార్యక్రమాలని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ ని ఉపాధ్యాయులు చిన్న హుస్సేన్ సాహెబ్ అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని గొళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల నిర్వాహకులు ఏపిడబ్ల్యూజే నంద్యాల ఉపాధ్యక్షులు సీనియర్ రిపోర్టర్ నూర్ భాష మాట్లాడుతూ నిజంగానే నంద్యాల ప్రజలకు గోళ్ళ రాజేష్ అన్న చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల వల్ల ప్రజలు గోళ్ళ రాజేష్ పై చాలా ప్రేమ అభిమానాలు కురిపిస్తున్నారని గోళ్ళ రాజేష్ పై ప్రశంసలు,అభినందనలు అందిస్తున్నారని వారిని ఆశీదిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహకులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు తనది పూర్వజన్మ సుకృతం అని ఇలాంటి సేవా కార్యక్రమాలు తన ద్వారా ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తున్న గోళ్ళ రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ భగవంతుడు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోళ్ళ రాజేష్ పై భగవంతుని ఆశీర్వచనాలు ఎల్లకాలం ఉండాలని అలాంటివారు ఎల్లకాలం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు ఇలాంటి సేవ తత్పరులైన గోళ్ళ రాజేష్ పై ప్రజలు చూపిస్తున్న ఆధరభిమానాలు ఎల్ల కలం ఇలాగే ప్రేమనందించాలని గోళ్ళ రాజేష్ ప్రజలకు మరెన్నో సేవ కార్యక్రమాలు చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.



## సంక్రాంతి స్ఫూర్తితో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య

**పోరుమామిళ్ల జనవరి 12 (నంది పత్రిక ప్రతినిధి ):**సంక్రాంతి పండుగ సందర్భంగా శీలంపోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా రైతుల కష్టానికి గౌరవం తెలిపే, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను బలపరిచే మహత్తర సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు నింపాలని, ముఖ్యంగా అన్నదాత రైతుల జీవితాల్లో సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, పండుగ స్ఫూర్తితో సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని లక్ష్మయ్య తెలిపారు.




## శ్రీ మద్దులేటీ స్వామికి స్వాతి నక్షత్ర పూజలు.





**బేతంచెర్ల జనవరి 12 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మద్దులేటీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ మద్దులేటీ ఘన నరసింహ స్వామి స్వామి వారికి స్వాతి నక్షత్ర పూజలలో భాగంగా ప్రత్యేక పూజలు, సహస్ర దీపాలంకరణ సేవ మరియు పల్లకి సేవా కార్యక్రమాలు, దేవస్థాన వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపకమిషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు స్వాతి నక్షత్ర పూజా కార్యక్రమాలను దగ్గరుండి ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని ఆశ్రయించిన మహిళ.



**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని వణికందిన్నె గ్రామానికి చెందిన మద్దెల లక్ష్మీదేవి అను మహిళ నంద్యాల జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో తనను మహిళా అని కూడా చూడకుండా తమ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నడివీధిలో చెప్పుతో కొట్టి అవమానపరిచినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.దాడి చేసిన వ్యక్తి నుండి ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. అర్జని స్వీకరించి విచారించి తగు చర్యలకు శిరివెళ్ల పోలీసులకు సమాచారం అందించినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## నిత్యాన్నదాతకు పలువురు ప్రముఖుల అభినందనలు

**ఆత్మకూరు జనవరి 12నంది పత్రిక :** ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రతిరోజు నిత్యాన్నదానం తోపాటు పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంచి పరమేశ్వర రెడ్డి ని కదిరినాయుడు పల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు విద్యా ప్రదాత రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన నిష్ బిట్ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు కలిసి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలో సంతృప్తిని పొందుతూ పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు నిరూపమానమని వారి సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,ఉపాధ్యాయులు రవీంద్ర కుమార్,రాజేంద్రకుమార్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 1 నుండి అన్ని శాఖల ఫైల్స్ ను ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే సమర్పించాలి.: చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 12, నంది పత్రిక ఫిబ్రవరి 1 నుండి అన్ని శాఖలు ఫైల్స్ ను ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు,వివిధ శాఖల కార్యదర్శుల సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుండి కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా సమావేశంలో పాల్గొన్నారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్లో వర్చువల్ గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజా సేవల మెరుగుదలకు సంబంధించిన ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరిగింది. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (జిఎస్డిపి), పరిపాలనా సంవర్ధనకు పది సూత్రాలు, ఆదాయార్జన శాఖల పనితీరు సమీక్ష, వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు పురోగతి, ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ (పిపిపి) సహిత పెట్టుబడి ప్రతిపాదనల సమీక్ష, ఆర్టీజీఎస్ ద్వారా శాఖల ఫైళ్ళ పరిష్కార స్థితి, డిజిటల్ పరివర్తన మరియు వాట్సాప్ గవర్నెన్స్ వంటి ఆన్లైన్ సేవలు, రెవెన్యూ శాఖ కార్యకలాపాలు, పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ, రెవిన్యూ సమస్యల పరిష్కారం, భూమి సర్వే మరియు 'వికసిత్ భారత్ రోజగార్ మరియు అజీవికా మిషన్ (గ్రామీణ)' పథకం వంటి వివిధ ప్రధాన విషయాలు ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ప్రగతి మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడే విధంగా ప్రభుత్వ యంత్రాంగం మరింత సమర్థవంతంగా, జవాబుదారీతనంతో మరియు పారదర్శకంగా పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేయడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఆఫీస్ విధానం తప్పనిసరి అని, ఫిబ్రవరి 1 నుండి అన్ని శాఖలు ఈ ఆఫీస్ ద్వారానే ఫైల్స్ సమర్పించాలన్నారు. జిల్లాలోనీ రేగడి నేలలకు అనుకూలంగా రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలను రూపొందించాలన్నారు. గృహ నిర్మాణాలపై హౌసింగ్ అధికారికి, పరిశ్రమల స్థాపనలో త్వరితగతిన అనుమతుల మంజూరుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.




## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### మహనీయులు స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన చైర్మన్ సుధాకర్ రెడ్డి.



నందికొట్కూర్ జనవరి 12( నంది పత్రిక) భారతీయ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తి చేసిన మహనీయులు స్వామి వివేకానంద అని దేశంలోని యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో యువత ముందు ఉండాలని మున్సిపల్ చైర్మన్ దాస్య సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వగృహం నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు . అనంతరం ఆయన మహనీయులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లేవండి, మేల్కొనండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి అని ఆయన సందేశం నేటి సమాజంలో యువతకు ఆదర్శనీయమని , సమాజ హితమునకు ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. సమాజ హితం కోసం వివేకనందుని అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘురామిరెడ్డి, మోటు మురళి, కౌన్సిలర్ లాలు ప్రసాద్, మైనార్టీ నాయకులు షేక్షావలి, భాను ప్రకాష్ మరియు స్థానిక నాయకులు మరియు యువత పాల్గొన్నారు.

## పాస్ బుక్స్ పంపిణీ పారదర్శకంగా జరగాలి

### ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పి.వి ఐ రాజు



కలసపాడు, జనవరి 12 (నంది పత్రిక):ప్రభుత్వం చేపట్టిన పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఎలాంటి అవకతవకలు లేకుండా, పూర్తిగా పారదర్శకంగా, ప్రజలకు నిజంగా ఉపయోగపడే రీతిలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.వి ఐ రాజు స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన కలసపాడు మండలం ఎమ్మార్వో మధురవాణిని కలిసి, పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీలో రైతులు, భూమి యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల హక్కులను కాపాడటమే ప్రభుత్వ బాధ్యత అని, భూమి హక్కులకు సంబంధించిన అంశాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని పి.వి ఐ రాజు అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సందేహాలకు వెంటనే పరిష్కారం చూపితేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మధురవాణి స్పందిస్తూ, పట్టాదార్ పాస్బుక్స్ పంపిణీ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## జిల్లాలో రెండవ విడత పట్టాదారు పాసుపుస్తకాలు ఫిబ్రవరి రెండవ వారంలో జరగనున్న పంపిణీకి ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి .

### మొదటి విడత పంపిణీని ఒక్కసారి వెరిఫై చేసుకుని, రెండవ విడతలో పంపిణీ సాఫీ చేసుకోవాలి. - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి 12: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం " రెండవ విడత పట్టాదారు పాసుపుస్తకాలు ఫిబ్రవరి రెండవ వారంలో జరిగే పంపిణీ, మొదటి విడత పంపిణీలో జరిగిన పట్టాదారు పాసుపుస్తకాలు ఒక్కసారి వెరిఫై" జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, తహాశీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత పట్టాదారు పాసుపుస్తకాలు ఫిబ్రవరి రెండవ వారంలో జరిగే పంపిణీకి సిద్ధం చెయ్యాలని, 13 మండలాలకు సంబంధించి 14 గ్రామాలకు రీ సర్వే పూర్తి చేసి సిద్ధం చెయ్యాలని అన్నారు. జనవరి 02వ తేదీ నుండి 09వ తేదీ వరకు జరిగిన మొదటి విడత 19 మండలాలు 170 గ్రామాలకు 66,126 పట్టాదారు పాసుపుస్తకాలు రాగా 62,483 పంపిణీ జరిగాయని అన్నారు. మిగిలిన పట్టాదారు పాసుపుస్తకాలు ఎందుకు పంపిణీ చెయ్యలేకపోవుట కారణాలు మండలాలు వారీగా పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. మొదటి విడత పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీని ఒక్కసారి వెరిఫై చేసుకుని, లోటుపాట్లను అధిగమించి రెండవ విడత పంపిణీకి విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో లు యం.అచ్యుత అంబరీష్, యం.వి.రమణ, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## వాకింగ్ ట్రాక్ నిర్మాణం అద్భుతం

### పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురు చూసే యువతకు ఎంతగానో ఉపయోగం.... సీఐ ప్రవీణ్ కుమార్



బనగానపల్లె జనవరి 12నందిపత్రిక నంద్యాల జిల్లాలోనే ఎక్కడా లేనివిదంగా బనగానపల్లె మున్సిపల్ గ్రౌండ్ లో మంత్రి సంకల్పం తో ఇందిరమ్మ మేడం రూ. 18 లక్షలు ఖర్చు చేసి తయారు చేయించిన వాకింగ్ ట్రాక్ నిర్మాణం అద్భుతం అని బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం సీఐ వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి తన సిబ్బందికి వాకింగ్ ట్రాక్ వల్ల ఉపయెగాలను వివరించారు. పోలీస్ ఉద్యోగాలకు వెళ్లే వారికి అందులో 800,400 మీటర్స్ రన్నింగ్ ఈవెంట్స్ ఉంటాయని అయితే ఉద్యోగాలకు ఎదురు చూస్తున్న యువకులు ఇక్కడ ప్రాక్టీస్ చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. కార్యక్రమం లో ఎసై దుర్గారెడ్డి ఇతర సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి జనతా వారధి



బనగానపల్లె జనవరి 12నందిపత్రిక స్థానిక బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో సోమవారం జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సూచన మేరకు బనగానపల్లె బిజెపి పట్టణం మరియు రూరల్ మండల అధ్యక్షులు యాదగిరి. హరి కృష్ణ గౌడ్ లు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ క్రిష్ణ యాదవ్ పాల్గొని జనతా వారధి కార్యక్రమం లో ప్రజలనుండి సమస్యలను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటుందని ఆలాగే ఈ జనతా వారధికి అధికారుల స్పందన కూడా బాగావుందని అన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజల నుండీ వచ్చిన వినతులను స్తానిక బనగానపల్లె తహసీల్దార్ నారాయణ రెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండలం అధ్యక్షుడు రామ సుబ్బయ్య ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు యాదవ్ మండల ఉపాధ్యక్షుడు నాగ మల్లారెడ్డి ఓబీసీ జిల్లా కార్యదర్శి పద్మా శంకర్..బిజెపి నాయకులు తీర్థం రెడ్డీ..చిన్నమద్దిలేటి మోహన మురళీ రాజశేఖర..నాగరాజు తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు



## భారతీయుల స్వేచ్ఛ స్వాతంత్రానికై శత వసంతాల సీపీఐ :

### నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు.

సిరివెళ్ల : (నంది పత్రిక) తెల్ల దొరల భానిస ఉక్కు సంకెళ్ల మధ్య నలిగిపోతున్న భారతావని స్వేచ్ఛ స్వాతంత్రానికై నాడు పోరాడి సమాజానికి ఊపిరి పోసిన భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నేడు శత వసంతాలు పూర్తి చేసుకుని లక్షలాదిమంది ప్రజలతో భారీ బహిరంగ సభ ద్వారా గర్జించబోతున్నట్లు నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు సిరివెళ్ల మండల కేంద్రంలోని కటిక సెంటర్లో శత వసంతాల బహిరంగ సభను దిగ్విజయం చేయాలని కోరుతూ జీపు జాత నిర్వహణలో భాగంగా ఆయన ప్రసంగించారు. సిరివెళ్ళకు వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు గారికి సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ గారికి ఇతర సిపిఐ అనుబంధ ప్రతినిధులకు స్థానిక సిపిఐ మరియు అనుబంధ సంఘాలు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం 100 సంవత్సరాల ప్రయాణంలో భారత దేశ ప్రజలను సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం నింపి ఉద్యమ పోరాటాల ద్వారా చైతన్యపరిచి సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేసిందన్నారు. కుల మతాల మధ్య భారతీయ జనతా పార్టీ చిచ్చు పెడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నదని అన్నారు. కాశీలో టీ అమ్ముకున్న అంటూ ప్రచారం చేసిన నరేంద్ర మోడీ గారు ఆనాడు 4 లక్షల మెజారిటీతో గెలుపొంది నేడు 40 వేలకు మెజార్టీ పడిపోయిందంటే ఆయనకు ప్రజాబలం లేదని అన్నారు. పుల్వామా ఘటనలో యుద్ధానికి పూనుకున్న నరేంద్ర మోడీ ఎంతోమంది దేశ ప్రతినిధులు చెప్పిన వినలేదని అమెరికా అధ్యక్షుడు మాత్రం ఒక్క మాట చెప్పగానే వెనకడుగు వేశారని అన్నారు. అమెరికా వాళ్ళ మాట ఎందుకు విన్నారో ప్రజలే గమనించాలని అన్నారు 21 ఎమ్మెల్యే రెండు ఎంపీలకు పోటీ చేస్తే అన్నిచోట్ల గెలుపొందారని తెలుగుదేశం పార్టీ 151 సీట్లతో విజయం సాధించారని ఈ విజయం వెనుక అమెరికా టెక్నాలజీ ఈవీఎంల ప్రమేయం ఉందని మన భారతదేశం కోడై చూస్తున్నట్లు తెలియజేశారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలను నీరుగారుస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా వేరు మార్చారని అన్నారు. కష్టజీవులకు ఆహారాన్ని అందిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు గారిస్తే మరో ఉద్యమ పోరాటం చెవి చూస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు రాబోయే రోజుల్లో డబ్బులు పై మాత్రమే గాంధీ తాతను చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి దేశంలోని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను నాయకులను ప్రతిపక్షాలను కలుపుకొని పోతూ తెలంగాణ జిల్లా ఖమ్మం లో ఐదు లక్షల మందితో కదం తొక్కబోతున్నట్లు ఆయన పిలుపునిచ్చారు శతవసంతాల వేడుకలకు సిద్ధమైన సిపిఐ పార్టీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని ప్రజా ఉద్యమ పోరాట పార్టీ అయినటువంటి సిపిఐ కి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఉద్యోగాల మాటే ఎత్తడం లేదని నిరుద్యోగం తాండవం .చేస్తున్నట్లు తెలిపారు. ఈ దేశ అభివృద్ధిలో సిపిఐ పాత్ర ఎనలేనిదని ఎందరో మహనీయుల త్యాగఫలం వల్ల సమాజంలోని ప్రతిబంధకాలను నిర్మూలించినట్లు పేర్కొన్నారు. వివక్ష బానిసత్వం కార్మిక కర్షక శ్రమజీవుల దోపిడీ అనాగరిక చర్యలను నాటి నుండి నేటి వరకు ఉద్యమ పోరాటాల ద్వారా ప్రజల మద్దతుతో అరికడుతూ సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి కొమ్ము భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## 18న జరిగే సిపిఐ శత వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి

### - సిపిఐ మండల కార్యదర్శి వెంకటశివుడు

కొత్తపల్లి - నంది పత్రిక : భారతదేశ పేద ప్రజల పోరాటాల సింహ స్వప్నం, శ్రమజీవులకు అండగా ఉన్న సీపీఐ వందేళ్ళ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్షలాది మందితో జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటశివుడు పిలుపునిచ్చారు.సోమవారం కొత్తపల్లి మండల కేంద్రంలో శతాబ్ది ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా జరగనున్నాయని స్వాతంత్రం సాధించిన తర్వాత ఎన్నో త్యాగాలతో నిర్బంధాలతో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు చేసింన సీపీఐ భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం సామజిక న్యాయం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అంతర్భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ 1932లోనే ప్రారంభమయ్యిందని ఎర్ర జెండా ముద్దుబిడ్డలు పేద ప్రజలకు అండగా ఉన్న కీవశేవ చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, పోలేపెద్ది నరసింహమూర్తి, పులుపుల శివయ్య, మద్దుకూరి చంద్రశేఖరరావు, కంభంపాటి సత్యనారాయణ, తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి స్వామి రెడ్డి చదువుల రామయ్య వంటి సుప్రసిద్ధ కమ్యూనిస్టు నేతలు నాయకత్వం వహించార అని తెలంగాణ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, రాజబహదూర్ గౌడ్, మక్దుం మొహియుద్దీన్, సర్వదేవభట్ల రామనాథం, నల్లమల గిరిప్రసాద్, భీమిరెడ్డి నరసింహారెడ్డి వంటి ఉద్దండులు తెలంగాణ ప్రజల వైతాళికులుగా నిలిచారు. తెలుగు నేలలో లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచటంలోనూ, తెలంగాణ విముక్తి సాధనలోనూ సీపీఐ నిర్వహించిన పాత్ర అజరామరం అని కొనియాడారు 18న ఖమ్మం పట్టణంలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు ప్రదర్శన, బహిరంగ సభలలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మొక్సేశ్వరుడు, బీమలింగం, బాలకృష్ణ, లింగమయ్య, అయ్యస్వామి, అంజి పాల్గొన్నారు..



## పీరుషాపేటలో రైతు కుటుంబానికి వైఎస్సార్సీపి నేతల భరోసా.



మిడుతూరు జనవరి 12(నంది పత్రిక) మండల పరిధిలో పీరుషాపేట గ్రామానికి చెందిన రైతు రంగస్వామి జత ఎద్దులు ఇటీవల ప్రమాదవశాత్తు గనైట్ గుంతలో పడి మృతి చెందాయి. ఈ ఘటనతో ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి స్పందించి తన సొంత నిధులతో రెండు ఎద్దులను కొనుగోలు చేసి అందజేశారు.అలాగే రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కూడా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్యార్ డైరెక్టర్ కె. జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్సీపి గ్రామ అధ్యక్షుడు భరత్ రెడ్డి, యువ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, పాల డైరెక్టర్ శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దండుగల శ్రీరాములు, వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు సంపంగిశివకృష్ణ,బాలు,రాము,శివ,సాములుపాటుపలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించండి

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 183 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 328 దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

నంద్యాల, బ్యూరో, జనవరి, 12(నంది పత్రిక):- ప్రజా వినతులను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించిన 183 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా వినతుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి వాటిని త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్జీలు పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నిర్ణీత గడువులోగా అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అర్జీల పరిష్కార విషయంలో ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని సదరు విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అర్జీదారులకు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారణ దిశగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా రీఓపెన్ అర్జీలను సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి విషయాన్ని పూర్తిగా తెలుసుకొని అర్జీని పరిష్కరిస్తామన్న నమ్మకాన్ని వారికి కలిగించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా స్వీకరించిన 183 అర్జీలలో అడంగల్ సవరణకు సంబంధించి 52, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి 47, అసైన్డ్ మరియు భూ ఆక్రమణకు సంబంధించి 32, రెవెన్యూ-కోర్టు విచారణలకు సంబంధించి 16, సర్వే/రీసర్వేకు సంబంధించిన సమస్యలు 31, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 5 దరఖాస్తులు, అందాయన్నారు.లి

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన స్మశానవాటికలో కంపచెట్లతో నిండిపోవడంతో పాటు మధ్యలో వాగు ఉండడం వల్ల స్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని అందుకు వాటిని తొలగించి వంతెన నిర్మించగలరని డిఆర్ఓ అర్జీ సమర్పించారు. మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన రహమత్ బీ తన భర్త అనారోగ్యంతో మరణించినందువల్ల వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. లిపత్రికా ప్రకటన



## పోరుమామిళ్లలో శ్రీ అభిరామ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం

**- హాజరైన విజయమ్మ, రితేష్ రెడ్డి**



పోరుమామిళ్ల, జనవరి 12(నంది పత్రిక ప్రతినిధి): పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం ప్రక్కన డాక్టర్ పి.సుధీర్ కుమార్, డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ప్రీడియాట్రిక్, గైనిక్ కు సంబంధించి నూతనంగా శ్రీ అభిరామ్ పేరుతో సోమవారం ప్రయివేట్ ఆసుపత్రి ప్రారంభించబడింది. మాజీ ఎంఎల్ఏ విజయమ్మ, టీడీపీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్బంగా రితేష్ రెడ్డి, విజయమ్మ మాట్లాడుతూ...ఒక భాధ్యతగా ప్రజలకు వైద్య సేవలు అందించడం గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుంది అన్నారు. పోరుమామిళ్ల చుట్టు ప్రక్కల గ్రామాలు, మండలాల ప్రజల కోసం చక్కటి వసతులతో ఆసుపత్రిని ప్రారంభించిన డాక్టర్ల దంపతులను అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉజ్వల భవిష్యత్ ను అందుకోవాలన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న, రోడ్డు డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ రంతు, వైఎస్ఆర్సీపి బద్వేల్ నియోజక వర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ యనమల సుధాకర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సీతావెంకట సుబ్బయ్య, శెట్టెం ప్రతాప్, కొండా కృష్ణారెడ్డి, లేత్ మిషన్ షరీఫ్, ఇమామ్ హుస్సేన్, కలవకూరి రమణ, పంగా రవీంద్రారెడ్డి, మురుకూటి విజయకుమార్ రెడ్డి, కొండా రామకృష్ణా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, అధికారిరాజ, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యత శాతాన్ని పెంచాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు , నంది పత్రిక......జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యత శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న నిరక్షరాస్యులు 1,61,914 మందిని అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఏ, డ్వామా, మెప్మా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి చదువు నేర్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మార్చి 29 వ తేదీన నిర్వహించనున్న పరీక్షకు వారిని హాజరు పరిచి, వారందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 16101 ప్రదేశాల్లో శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, ఆ ప్రదేశాల్లో తగిన సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, సమగ్ర శిక్ష ఏపీసీ కలెక్టర్ ఆదేశించారు. ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం.చేయబడుతుందని వారికి.తెలియచేసి ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకట రమణయ్య , మెప్మా పీడీ శ్రీనివాసులు , డీఈవో సుధాకర్ , సిపిఓ భారతి , డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క పాల్గొన్నారు.

# నంద్యాల ప్రజలు ఒకసారి ఆలోచించండి.

**ప్లాస్టిక్ నివారణకు సంఘమిత్ర అంకురార్పణ చేసింది.**

**సంఘమిత్ర ఆలోచనకు ముందుకొస్తున్న దాతలు.**

**ప్లాస్టిక్ వద్దు..స్టీల్ ప్లేట్స్ ముద్దు అంటున్న సంఘమిత్ర.**

**అనాథ బాలలను ఆధు కుంటున్న సంఘమిత్ర.**


**సంఘమిత్ర కు ఉచితంగా పాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.**

నంద్యాల జనవరి 12 ప్రస్తుత సమాజంలో లాభం లేనిది ఏ పని చేయని కాలం...పది మందికి ఉపయోగపడాలనే స్వార్ధం లేకుండా సంఘమిత్ర పని చేస్తుంది.నంద్యాలలో సంఘమిత్ర కార్యాలయం ఏర్పాటు చేసి కొందరు అనాథ బాలురను అక్కున చేర్చుకొని వారికి వసతి,భోజనం,విద్యా బుద్దులు నేర్పించి ఎందరినో ప్రయోజకులను చేస్తుంది.సంఘమిత్ర చేస్తున్న మంచి పనికి ఎందరో అభాగ్యులైన పిల్లలు సంఘమిత్రలో చేరిపోయారు.సభ్యులు అందరూ తలో ఒక చెయ్యి వేస్తూ మనసున్న మా రాజుల సహాయ సహకారాలతో నెట్టు కోస్తూ క్రమశిక్షణ తో వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్నారు.దివంగత ఎంపీ పేదల పెన్నిధి ఎస్పీ వై రెడ్డి సంఘమిత్ర కార్యాలయంలో ఉన్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేవారు.సంఘమిత్రలో ఎంత మంది విద్యార్థులు ఉన్నా వారికి టీ,కాఫీ,పెరుగు,పాలు కు ఇబ్బందులు లేకుండా చూసుకునేవారు.అనారోగ్యంతో ఆయన మృతిచెందడంతో కొద్దిరోజులు సంఘమిత్రకు పాల ఇబ్బందులు ఏర్పడ్డాయి.సంఘమిత్ర కు పాల ఇబ్బందులు ఉన్నాయని ప్రసార మాధ్యమాల్లో ప్రచురించడంతో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి స్పందిస్తూ అక్కడికి చేరుకొని విద్యార్థులను,సభ్యులతో మాట్లాడి ఎన్ని పాలు కావాలన్నా ఉచితంగా ఇస్తానని ప్రకటించి నేటి వరకు పాలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ సమస్య అధికం అయింది.ప్రతి శుభ కార్యంలో ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించడం అలవాటుగా మారింది.ప్లాస్టిక్ వస్తువులు ఎక్కడ పడితే అక్కడ,కాల్వల్లో వేయడం, గోవులు,పశువులు వాటిని తిని అనారోగ్యానికి గురయ్యేవి.ప్లాస్టిక్ నివారణకు ప్రభుత్వాలు ప్రచారాలు చేసిన పలితం లేకపోయింది.ప్లాస్టిక్ తయారు నిలుపుదల చేయాలంటే కష్టతరంగా మారిపోయింది.ప్రభుత్వం ప్లాస్టిక్ నివారణకు ఎన్ని ప్రచారాలు చేసిన పలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలోనే సంఘమిత్ర సభ్యులు ఎవరు చేయలేని ఆలోచనకు అంకురార్పణ చేశారు.నంద్యాల ప్రజలకు ఒక గొప్ప శుభవార్త అందించారు.పెళ్ళిళ్ళు,శుభకార్యాలు చేసేవారు ఎవరైనా సరే ప్లాస్టిక్ వాడకుండా మా వద్ద ఉన్న స్టీల్ వస్తువులు ఉచితంగా తీసుకొని తిరిగి ఇవ్వాలని కోరారు.సంఘంలో ఎందరికో ఆదర్శంగా సేవలు చేస్తూ తమ వద్ద ఉన్న వాటిని ఇస్తే కనీసం ప్లాస్టిక్ నివారణతో పాటు ప్రజలకు ఖర్చులేకుండా ఉంటుందనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు.మంచి ఆలోచన కావడంతో కొందరు వారి వద్ద స్టీల్ వస్తువులు వాడుకొని తిరిగి ఇస్తున్నారు.సంఘమిత్ర చేస్తున్న గొప్ప కార్యక్రమానికి ఉడతా భక్తిగా వివేకానంద జయంతి,యువజన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి స్పందించి సంఘమిత్ర బాలుర ఆవాస గృహానికి 120 స్టీల్ ప్లేట్స్ అందజేశారు.సంఘమిత్ర చేస్తున్న సేవలకు డాక్టర్ రవి కృష్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారు.సంఘమిత్ర లా ప్రతి కళ్యాణ్ మండపం,శుభ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నివారించే విధంగా టిఫిన్,బోజనాలు,స్నాక్స్ కు స్టీల్ వస్తువులు వాడితే కాసింత ప్లాస్టిక్ ను నివారించవచ్చు.ప్లాస్టిక్ వద్దు,స్టీల్ వస్తువులు ముద్దు అనే ప్రచారం ప్రతి ఒక్కరు పట్టణ,గ్రామీణ ప్రాంతాలతో పాటు ప్రతి ఒక్కరు శుభకార్యాల లో ప్లాస్టిక్ నివారిస్తారని ఆశిద్దాం.మనిషి అనుకుంటే ఏదైనా సాధ్యం అని ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా స్టీల్ వస్తువులు వాడి నిరూపిస్తారని ఆశిద్దాం.మార్చి నుంచి పెళ్ళిళ్ళు,శుభకార్యాలయలకు సీజన్ కాబట్టి కొందరైనా ప్లాస్టిక్ కు దూరంగా ఉండి స్టీల్ వస్తువులను వాడండి.పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో మహానుభావులు ఉన్నారు,వారు ఎందరికో సహాయం చేస్తుంటారు,ప్లాస్టిక్ నివారణ కు వారి వంతు బాధ్యతగా ఎవరైనా ఇలాంటి వారికి,కళ్యాణ్ మండపం లలో ఉచితంగా స్టీల్ వస్తువులు అందిస్తే ప్లాస్టిక్ నివారణకు సహాయపడిన వారు అవుతారు.ఆలోచించి మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలి

**డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ**

కర్నూలు, నంది పత్రిక.....స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కి సంబంధించి ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తహసిల్దార్ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్ ల ద్వారా వచ్చిన అర్జీలను మొదటి వారం విచారణ (జుఅనబఋతీఎ) పూర్తి చేసి, రెండవ వారం ఫైల్ ప్రాసెస్ చేసి, మూడవ వారంలో ప్రతిపాదనలు లేదా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... పెండింగ్ లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలన్నారు.. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కి సంబంధించి రెవెన్యూ అంశాల్లో ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా పురోగతి తీసుకొని రావాలని డిఆర్ఓ తహసిల్దార్ లను ఆదేశించారు...పిజిఆర్ఎస్ కి సంబంధించి ప్రోగ్రెస్ లో ఉన్న అర్జీలను నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసే సమయం వరకు వేచి చూడకూడదన్నారు.. ఎట్ టూ వ్యూ కేసులు ఏవి కూడా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.. రీ ఓపెన్ శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి మాట్లాడుతూ యూనిఫైడ్ హోమ్ సర్వే లో భాగంగా ఇంటింటి సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సునీత, పాల్గొన్నారు..



## చుంచులూరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మర్రిపాడు జనవరి 12నంది పత్రిక : సంక్రాంతి పర్వదిన సందర్భంగా చుంచులూరు యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కలిశెట్టి రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని,క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని,క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు విస్తరిస్తాయని అన్నారు.మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 25 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దువ్వూరు జయదేవ్,బత్తలపల్లి రోశిరెడ్డి,జొన్నా రాఘదీప్,గ్రామస్తులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి,చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానాలకు విరాళాలు



బనగానపల్లె జనవరి 12నందిపత్రిక యాగంటి,చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు సోమవారం భక్తులు విరాళాలు అందజేశారు. నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా వాస్తవ్యులు బి.జె. అనంతరాము ధర్మపత్ని ప్రమీళ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,000/- రూ చందాను ఆలయ కమిటీ ఛైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , డెవలప్ మెంట్ కమిటీ ఛైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. అదే విధంగా యాగంటి దేవస్థానానికి నంద్యాల జిల్లా, గోరుకల్లు గ్రామానికి చెందిన నారాయణ నరసయ్య దంపతులు దేవస్థానముకు రూ.10116 లు విరాళముగా అందజేశారు. దాతకు ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఆలయ ఈఓ పాండురంగారెడ్డి మరియు చైర్మన్ మౌలీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## అక్షర ఆంధ్ర కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ వ్యవస్థ పరీక్షలపై సమీక్ష**



నంద్యాల బ్యూరో, జనవరి 12 (నంది పత్రిక):- అక్షరాస్యత సాధనలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్ లను సూచించారు. సోమవారం సాయంత్రం ఏపీ సచివాలయం నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమ పురోగతిపై ప్రిన్సిపల్ సెక్రటరీ వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ భాష గారితో కలిసి "అక్షరాంధ్ర" పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని ఎన్ఐసి వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారితో పాటు వయోజన విద్య నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ల సర్వే, లెర్నింగ్ సెంటర్ల నిర్వహణ, సెంటర్లలో బోధన జరుగుతున్న ఫోటోగ్రాఫ్‌లు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. అక్షరాస్యత సాధనలో ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణపై కూడా సూచనలు చేశారు.

## అహోబిలంలో ఘనంగా స్వాతినక్షత్ర వేడుకలు

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12, నంది పత్రిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సోమవారం స్వాతి నక్షత్ర వేడుకలు వేదపండితులు ఘనంగా నిర్వహించారు. దిగువ అహోబిలంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ తమ బృందంతో సుదర్శన హోమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.





# వైస్సార్సీపీ కర్నూలు జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం




**కర్నూలు నంది పత్రిక.....**వైస్సార్సీపీ కర్నూలు జిల్లా స్థాయిలో పార్టీ నిర్మాణ కార్యక్రమం గురించి జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఇన్చార్జులు మరియు నియోజకవర్గ సమన్వయకర్తలు,పార్లమెంటు ఇన్చార్జి,పార్టీ రాష్ట్ర స్థాయి రాజుజ, జజుజ సభ్యులు మరియు జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి పార్టీ నాయకులకు జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మన పార్టీ ప్రియతమ నాయకులు, అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాను సారం పార్టీ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ కమిటీల నిర్మాణ కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. ఈ కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి, వాటిని డిజిటలైజేషన్ చేయడం ముఖ్య ఉద్దేశం. తద్వారా ప్రతి కమిటీలోని సభ్యునికి పార్టీలో ఉన్నటువంటి నాయకులకు ఒక గుర్తింపు కార్డు అనేది ఇవ్వడం జరుగుతుంది.కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , జిల్లా అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి , నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి , జోనల్ ఇంచార్జ్ చల్లా మధుసూదన్ ,ఎమ్మెల్సీ శ్రీమతి కల్పలతా రెడ్డి , పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు ఆదోని మాజీ శాసనసభ్యులు వై సాయి ప్రసాద్ రెడ్డి , కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి , పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు నియోజకవర్గ ఇంచార్జ్ కంగాటి శ్రీదేవమ్మ , ఆలూరు నియోజకవర్గ శాసనసభ్యులు విరుపాక్షి తనయుడు యువ నాయకులు చంద్రశేఖర్ , కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ , శాసన మండలి సభ్యులు మధు సుధన్ మరియు మరియు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి నాయకులు పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## పోలిరెడ్డిపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులుఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

### 30 ఏళ్ల తర్వాత ఒకే పాఠశాలలో కలుసుకున్న 199798, 199899 పదవ తరగతి విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థుల హామీ



**మద్రిపాడు జనవరి 12నంది పత్రిక :** మద్రిపాడు మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని పోలిరెడ్డిపల్లి హైస్కూల్ నందు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. 199798 మరియు 199899 విద్యా సంవత్సరాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒకే పాఠశాల ప్రాంగణంలో మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని, భావోద్వేగాన్ని కలిగించిందని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యాభ్యాసం చేసిన రోజులను గుర్తు చేసుకుంటూ అప్పటి అనుభవాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాల వాతావరణం గురించి పరస్పరం ముచ్చటించుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విజయంలో క్రమశిక్షణ, కృషి, గురువుల మార్గనిర్దేశం ముఖ్యమని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణంలో ఉపాధ్యాయుల బోధనలు ఎంతో ఉపయోగపడ్డాయని కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో యోగ మహిళల ద్వారా సంక్రాంతి వేడుకల్లో భాగంగా పిండి వంటల తయారీ సందడి పోటీ నిర్వహణ.



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 12 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా నంద్యాలలో క్రాంతి నగర్ నందు వెలసిన శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా యోగ మహిళ శిక్షకుల చేత శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. వంటల సందడి కార్యక్రమాన్ని శ్రీ రామచంద్ర మిషన్ మేనేజర్ ఐతీ.శ్రీనివాసులు ఆదేశాల మేరకు నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిసిప్టర్స్ : శ్రీమతి అనంతలక్ష్మి మరియు వారి మిత్రబృందం, అలాగే యోగా - మాస్టర్ ఆశ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ పోటీలో తయారు చేసిన విధానాన్ని ఎక్కువ పోషకాలు ఉన్నటువంటి ఫలితాలు అక్కడికి విచ్చేసినటువంటి జడ్జెస్ ద్వారా ఇక పోటీ నందు నెగ్గినటువంటి వ్యక్తులకు ప్రథమ మరియు ద్వితీయ తృతీయ బహుమానాలు అందజేయడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమాలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైజ్ కింద బహుమానాలు అందరికీ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమం అందరినీ - ఇట్లే ఆకట్టుకుంది. అందరి వంటలు చాలా చక్కగా అద్భుతంగా పోషక విలువలు ఉన్నటువంటి పిండితో వివిధ రుచులు ఊరించే లడ్డు కొర్ర లడ్డు రాగి లడ్డు ఇలా చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ యొక్క పోటీ ప్రదర్శనలో అందరూ జడ్జెస్ ద్వారా ప్రశంసలు పొందటం గమనార్హం. ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా శ్రీ మతి అనంతలక్ష్మి మరియు ఆశ పాల్గొన్నారు.

చక్కటి బహుమానాలతో ప్రథమ మరియు ద్వితీయ తృతీయ బహుమానాలు శ్రీ అనంతలక్ష్మి, మరియు ఆశ, గోపాల్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి చేతులు మీదుగా అందరికీ బహుమతులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొనడం గమనార్హం.



# నేడు వివేకానందుని జయంతి



**మంత్రాలయం జనవరి 12**

గుర్తుచేసుకుందాం ఆమహానుభావుడిని. వివేకానందులు నేను నామతం యొక్క గొప్పదనాన్నే చెబుతాను, ఇతర మతాలను తక్కువచేసి మాట్లాడను. ఎందుకంటే అవన్నీ మా మతంలోంచి వచ్చినవే. ఏవిషయం మాట్లాడుకున్నా దాని మూలాలు మా సనాతన ధర్మంలో కనబడతాయి అని తరచుగా అనేవారు. వివేకానందుడు మేము విగ్రహాన్ని దేవుడుగా చూడం, విగ్రహంలోని దేవుడిని చూస్తాం, పూజిస్తాం అని చెప్పేవారు. వివేకానందుడు భయాన్ని వదిలేయమన్నారు. భయమే దుఃఖానికి మూలం. ఆయన ఓచక్కటి కథ కూడా చెప్పారు. వంటలన్నీ తయారు చేసి పెట్టి అక్కడివారు ప్రక్కకు వెళ్ళారు ఏదోపనిమీద. ఓకుక్క వచ్చింది. తినదామని ఎదరికి వెళ్ళడం, ఎవరైనా వచ్చి నడ్డివిరగ్గొడతారేమో అని ఇటూఅటూ చూడడం. ఒకవేళ ఏదో కొద్దిగా తిన్నా భయంతో తిన్నతిండి దానికి సంతోషమేమి కలిగిస్తుంది. మానవజీవితం కూడా అంతే. ఎప్పుడూ ఏదోదానిగురించి భయపడుతూ బ్రతికే జీవితం అవసరమా అన్నారు వివేకానందుడు. అందుకనే నిర్భయత్వం అలవాటు చేసుకోమన్నారు.వివేకానందులు చికాగో జరిగిన సర్వమతసమ్మేళనంలో సోదరసోదరీమణులారా, ప్రపంచమతాలకు తల్లి అయిన సనాతనధర్మం, భారతదేశప్రజల తరపున మీకు నమస్కరిస్తున్నానని అన్నది సత్యం ఇచ్చిన ధైర్యం వలన. అంతమంది వివిధ మతాధిపతులు మాట్లాడిన ప్రదేశం వివేకానందుల మాటలనే ఎందుకు ప్రతి ధ్వనిస్తూంది. చికాగోలోని ఒక వీధి వివేకానందుడు వీధి ఎందుకు అయింది. ఋషులు వేసిన సనతనధర్మ పునాదుల పటిష్ఠత అది. ఎందరో మూర్ఖులు దాన్ని పడగొట్టాలని ప్రయత్నించినా, ప్రయత్నిస్తూ ఉన్నా తట్టుకుని నిలబడ గలుగుతూందంటే దాని విలువ, విశాల విస్తృతభావన అటువంటిది కనుక.ప్రపంచశాంతికి మన సనాతన ధర్మం తప్ప వేరే దారి లేదు. ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా సనాతనధర్మ పరిరక్షణకోసం శ్రమించారు వివేకానందుడు.కారణజన్ములు.ఆయన జయంతి రోజున ఆయనను ప్రత్యేకంగా తలుచుకుని తరిద్దాం.

# పోరుమామిళ్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవల లక్ష్యంతో 'అభిరాం హాస్పిటల్' ప్రారంభం



**పోరుమామిళ్ల జనవరి 12 నంది పత్రిక ప్రతినిధి ):** (పోరుమామిళ్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అభిరాం హాస్పిటల్ (చిన్నపిల్లల, గర్భిణీ మరియు స్త్రీల హాస్పిటల్) ను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొని, హాస్పిటల్ నిర్వాహకులు డా. పి. సుధీర్ కుమార్, డా. జి. ప్రత్యూష లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ, అభిరాం హాస్పిటల్ ప్రారంభం ద్వారా పోరుమామిళ్లతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, మహిళలకు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు ఈ హాస్పిటల్ ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అభిరాం హాస్పిటల్ సేవలు విస్తరించాలని ఆకాంక్షించారు.

# మస్జిద్ అల్ ఫుర్ఖాన్ ఈద్గా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 12 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం భీమవరం రోడ్డులోని మస్జిద్ అల్ ఫుర్ఖాన్ ఈద్గా కు చెందిన పేద విద్యార్థులకు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నోటు పుస్తకాలను అందజేశారు. సోమవారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈద్గా ప్రతినిధులకు ఫిరోజ్ ఈ పుస్తకాలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ జనవరి ఒకటో తేదీన ఇచ్చిన పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బొకేలు వద్దు - పుస్తకాలు ముద్దు అనే నినాదంతో మంత్రి గారు చేసిన సూచనకు నాయకులు, కార్యకర్తలు విశేషంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. నాయకులు అందజేసిన పెన్నులు, పుస్తకాలు, మరియు స్కూల్ బ్యాగులను నేడు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నామని ఫిరోజ్ వివరించారు. ఈ పుస్తకాలు విద్యార్థుల చదువుకు ఎంతో కొంత తోడ్పడతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉర్దూ డిఐ అస్మద్దీన్, ఖాదర్ కింగ్, ఈద్గా ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐ. ఆర్. బాను లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేత ఐ.ఆర్. మస్జిద్ టీమ్.



**నందికొట్కూరు జనవరి 12(నంది పత్రిక )** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు ఐ. ఆర్ మరియు బాన్ టీం యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. దీంతో ఆదివారం సెమీఫైనల్,ఫైనల్ మ్యాచులు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆసక్తికరంగా కొనసాగాయి. ఫైనల్ మ్యాచ్లో హోమ్ టీం కి చెందిన ఐఆర్ మజీద్ 11 టీం ప్రథమ విజేతగా నిలిచి 30 వేల నగదు బహుమతిని ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర , మైనార్టీ నాయకులు షేక్షావలి చేతుల మీదుగా కెప్టెన్ షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ అందుకున్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో హోరహోరిగా తలపడిన జట్టు సభ్యులను ఎస్సై నరేంద్ర మరియు మైనార్టీ నాయకులు షేక్షావలి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఐఆర్ టీ మరియు భాను టీం సభ్యులు మరియు వివిధ క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# భారత క్రీడా రంగంలో భారీ సంస్కరణలు... క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

భారత క్రీడా రంగ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ క్రీడా సమాఖ్యల (చీూదీం) పాలకవర్గాల్లో మాజీ క్రీడాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 'జాతీయ క్రీడా పాలన (జాతీయ క్రీడా సంస్థలు) నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 కింద ఈ కొత్త నియమాలను సోమవారం జారీ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.

# మర్కస్ మస్జిద్ హద్దుల ఉల్లంఘన మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యల పై బిఎస్డిపిఐ తీవ్ర ఖండన.

### మత సామరస్యానికి భంగం కలిగించే ఉద్దేశపూర్వక చర్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

**వెలుగోడు, జనవరి 12 (నంది పత్రిక):**వెలుగోడు పట్టణంలోని ఆరుగుల వద్ద ప్రెస్ మీట్‌లో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ మాట్లాడారు. సోమవారం ఉదయం ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మర్కస్ మస్జిద్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన తీరును తీవ్ర ఆందోళన కర విషయం గా ఆయన ప్రస్తావిస్తూ ఆరుగుల ప్రాంతంలోని మర్కస్ మస్జిద్‌కు ఇరువైపులా 100 మీటర్ల మేర స్పష్టమైన హద్దులు నిర్ణయించబడి ఉన్నాయని, ఆ పరిధిలో ఎటువంటి నినాదాలు, స్లోగన్స్ లేదా రెచ్చగొట్టే కార్యకలాపాలు నిర్వహించరాదని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ, ర్యాలీలో పాల్గొన్న కొందరు వ్యక్తులు కావాలని ఆ నిబంధనలను ఉల్లంఘిస్తూ మస్జిద్ హద్దులలో నుంచి వెళ్లి "జై శ్రీరామ్" నినాదాలు మరియు ఇతర నినాదాలు అభ్యంతరకర స్లోగన్స్ చేయడం తీవ్రంగా ఖండనీయమని.ఇది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశపూర్వక చర్యగా ఎస్డిపిఐ ఖండిస్తూ. శాంతియుతంగా ఉన్న వెలుగోడు పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే దురుద్దేశంతో ఈ చర్యలు చేపట్టడం అత్యంత ఆందోళనకరమని చెప్పారు.ఈ ఘటనపై వెంటనే అధికారులు మౌన ప్రేక్షకులుగా వ్యవహరించకుండా జోక్యం చేసుకొని, హద్దులను ఉల్లంఘించి నినాదాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్డిపిఐ డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేసులు



నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని.మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఎస్డిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, ప్రజలందరూ శాంతియుతంగా ఉండి చట్టాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ మంచిగా ప్రవర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం ప్రధాన కార్యదర్శి గౌస్, కార్యదర్శి తౌసిఫ్, కోశాధికారి మొయిన్, కమిటీ సభ్యులు ఇంతియాజ్, ఫాజులుల్లా, అవాజ్ కమిటీ నూరుల్లా పాల్గొన్నారు.

# రాజుగారు అంటే మనిషి

ఆయనకు ఏడుగురు కొడుకులు అంటే మనిషిలోని సప్తధాతువులు. కొడుకులు వేటకు వెళ్ళడమూ అంటే మనిషి జీవితాన్ని కొనసాగించడం.

జీవితమే ఒక వేట. వేటే ఒక జీవితం.

రాజ కుమారులు వేటాడిన ఏడు చేపలు అంటే

మనిషికి ఉండే అరిషడ్ వర్గాలు ( అనగా 6 ) 1.కామ 2.క్రోధ 3.లోభ 4.మోహ 5.మద 6.మాత్సర్యాలు వీటన్నింటిని మనిషి సాధన చేసి ఎండగట్టవచ్చు.

అంటే పూర్తిగా నియంత్రించవచ్చు.అందుకే కథలో ఆరు చేపలను ఎండగట్టినట్టు చెప్పారు. రాజుగారి కొడుకులు ఎండబెట్టిన ఏడు చేపల్లో ఒక చేప ఎండలేదు. ఏమిటా చేప. అది మనస్సు దీన్ని జయించడం చాలా కష్టం. ఎంత ప్రయత్నించినా అది ఎండదు.

**మనస్సు అంటే ఏమిటి?** మనస్సు అంటే సంకల్ప వికల్పాలు, ఒకటి తీరుతుంటే మరొకటి మొలుచుకొస్తుంది.

మొలిచే కోరికలను తీర్చుకుంటూ పోతుంటే జీవితకాలం చాలదు. కోరికలన్నింటిని జయించేసి మోక్షానికి వెళ్ళిపోవాలని ప్రతి ఒక్కరూ ఆరాటపడుతుంటారు. మోక్షానికి వెళ్ళాలనుకోవడం కూడా ఒక కోరికే.ఆ కోరికను ఎండగడితే తప్ప మోక్షం రాదు. ఈ చేప ఎండకుండా అడ్డు తగులుతున్నది ఏది ?గడ్డిమేటు.

గడ్డిమేటు అంటే ఏమిటి? కుప్పపోసిన అజ్ఞానం. గడ్డిమేటులా పేరుకుపోయిన అజ్ఞానాన్ని తొలగించా లంటే ఎలా? మామూలు గడ్డికుప్ప అయితే గడ్డిపరకలను పట్టి లాగి, పీకి ఒకనాటికి ఖాళీ చేయవచ్చు. కానీ అజ్ఞానం అలాంటిది కాదు. జ్ఞానాదాయ కమైన మాటలు ఎంత చెప్పినా, ఎన్ని చెప్పినా, ఎన్నిసార్లు చెప్పినా మనం చేత్తో గడ్డిపరకలను లాగినట్టేం

ఆ కుప్ప తరిగేది కాదు, తగ్గేది కాదు.

దాన్ని ఎంత ప్రయత్నించినా తగ్గించడం కష్టం.

మరి అది పోవాలంటే ఏం చేయాలి? ఆవు వచ్చి మేయాలి.ఆవు ఎక్కడి నుంచి రావాలి. అసలు ఆవు అంటే ఏమిటి? ఆవు అంటే జ్ఞానం.జ్ఞానం అనే ఆవు దొడ్లో ఎగబడి మేస్తే అజ్ఞానం అనే గడ్డికుప్ప ఒకనాటికి అంతరించి పోతుంది

లేదూడ జ్ఞానాన్ని అగ్నికణంగా మార్చి గడ్డిమేటు మీద వేస్తే కాలి బూడిదవుతుంది.అందుకే భగవద్గీతలో మన కర్మలు, వాటి ఫలితాలు జ్ఞానాగ్నిలో దగ్ధమైపోవాలని చెబుతాడు కృష్ణుడ (జ్ఞానాగ్నిదగ్ధకర్మాణాం) జ్ఞానాన్ని అగ్నిగా మలుచుకోగలిగిన వాడు సిద్ధపురుషుడు, యోగ పురుషుడు మాత్రమే. ఈ గోవును ఎవ్వరు మేపాలి. గొల్లడాడు మేపాలి. గొల్లవాడు అంటే ఎవరు? సమర్ధ సద్గురుడు, జగద్గురుడు.జ్ఞానరూపమైన భగవద్గీతను లోకానికి ప్రసాదించిన కృష్ణుడు గొల్లవాడే కదాంఅర్జునుడు అనే దూడను అడ్డు పెట్టుకుని వేదం అనే ఆవు పాలు పిండి జ్ఞానరూపంగా మనందరికి ధారపోశాడు. ఇంత గొప్పపని చేయవలసిన ఈ గొల్లవాడు ఆ పని చేయలేదు.ఏమిరా నాయనాంఆవును ఎందుకు మేపలేదు అని అడిగితే అమ్మ అన్నం పెట్టలేదు అన్నాడు. ఇంతకీ ఆ గొల్లవాడికి అన్నం పెట్టాల్సిన అమ్మ ఎవరు? అమ్మల గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ. ఆమెనే లోకం జగన్మాత అని కీర్తిస్తుంది.ఈ జగన్మాత అన్నం పెట్టక పోవడం వల్ల గొల్లవాడి ఆకలి తీరలేదు. ఓ జగన్మాతా ఈ గొల్లవాడికి ఎందుకు అన్నం పెట్టలేదమ్మా అంటే ఆవిడ పిల్లవాడు ఏడ్చాడు అంది.ఇంతకి ఆ పిల్లవాడు ఎవరు? ఆర్తితో దైవానుగ్రహం కోసం అలమటించేవాడు. ఈ పిల్లవాడు ఎందుకు ఏడుస్తున్నాడు? వాడికి చీమ కుట్టింది. ఎక్కడిది చీమా? దానికి ఇంకోపేరే సంసారం.సంసారం అనే చీమ కుట్టినందుకు ఆ పిల్లవాడు ఏడుస్తున్నాడు.ఆవులను మేపడానికి వచ్చే గొల్లవాడికన్నా ఆర్తితో దైవానుగ్రహం కోసం ఏడ్చే పిల్లవాడే ముఖ్యం కనుక ఆ పిల్ల వాడినే చూసుకుంది.మరి గొల్లవాడు అమ్మ అన్నం పెట్టక పోవడం వలన తన విధిని నిలిపి వేసాడా? లేదు. అమ్మ ద్వారా తన పనిలో భాగమైన శిష్ట రక్షణను చేసుకున్నాడు. చీమకుట్టినందుకు కథలో పిల్లవాడు ఏడ్చినట్టే సంసార బాధలు, ప్రపంచ బాధలు భరించలేక మనం కూడా ఏడుస్తున్నాం,

మనల్ని ఈ బాధలే చీమలై కుడుతున్నాయి.

చీమలు పుట్టలోనే ఉంటాయి. ఏమిటీ ఈ పుట్ట?

మనిషికి ఉండే సంసారం ఒక పుట్ట.

ఈ పరమార్థాన్ని చెప్పడం కోసమే జీవితంలోకి అడుగు పెట్టే ముందే ఈ గొప్ప విషయం తెలియాలనే సదుద్దేశంతోనే మన పెద్దలు ఈ కథను ప్రతి పిల్లవాడికి నూరిపోశారు.

సేకరణ- పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణలో నంద్యాల రచయితకు ఘన సన్మానం



ఎర్రగుంట్ల. నంది పత్రిక. (పెద్దనపాడు):వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పెద్దనపాడు గ్రామంలో ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ పాల్గొని తన కవితా గానంతో ఆహుతులను అలరించారు. సభానంతరం నిర్వాహకులు ఆయన్ని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిక్కా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ.. అష్టదిగ్గజ కవులలో అగ్రగణ్యుడైన అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఒక రచయితగా తనకు తీయని అనుభూతిని కలిగించిందని, నంద్యాల ప్రతినిధిగా రావడం తన అదృష్టమని పేర్కొన్నారు.సాహిత్య రంగంలో కొప్పుల ప్రసాద్ చేస్తున్న కృషిని నంద్యాల పుర ప్రముఖులు, న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.

## శ్రీవివేకవర్ధినిలో స్వామి వివేకానంద జయంతి



కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం, తత్వాలు, యువతకు ఆయన ఇచ్చిన సందేశాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానందునికి ఘనంగా నివాళులర్పించారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.



కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక): మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కమిషనర్ టి. శ్రీనివాస రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కార్మికులకు చెల్లించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రతి నెల వేతనాలు చెల్లించకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా వేతనాలు రాక మున్సిపల్ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులు పండుగ ముందు పస్తులు ఉండవలసి వస్తుందని, తక్షణమే సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్న ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్, వల్లందాస్ అనిల్, వీరన్న, కృష్ణ, సుంచు రవి, తాటి వెంకన్న, కె.ప్రమోద్, లింగాడపు యాకయ్య, దుర్గం మరియమ్మ, సత్యమ్మ, కొంగర కవిత, తేళ్ల సుజాత, యాకమ్మ, లక్ష్మి, అశోక్, ఈదునూరి ప్రభాకర్, బి.వీరన్న పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం దృష్ట్యా డివైడర్ వెడల్పు తగ్గించి నిర్మించాలి.



కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న 66 ఫీట్ల వెడల్పు రోడ్డు మధ్యలో డివైడర్ వెడల్పు తగ్గించి నిర్మించాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివారపు శ్రీధర్ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సలహాదారు వేం. నరేందర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్న విషయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నగర అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే ఏ కార్యక్రమమైనా స్వాగతిస్తామని తెలిపారు. కేసముద్రం పట్టణంలో ప్రస్తుతం చేపడుతున్న 66 ఫీట్ల రోడ్డు వెడల్పు పనుల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతూ, అనేక మంది చిరు వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాల కోసం ప్రస్తుతం ప్రతిపాదించిన రోడ్డు డిజైన్‌లో డివైడర్ వెడల్పు అధికంగా ఉండటం వల్ల రహదారి ఇరుకుగా మారి, వ్యాపారాలు, పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, అందువల్ల 66 ఫీట్ల రోడ్డులోనే డివైడర్ వెడల్పును తగ్గించి ఏర్పాటు చేయాలని, 66 ఫీట్ల పరిమితిలోనే అండర్ డ్రైనేజీ పనులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్పులు చేయడం వల్ల ప్రజల ఇళ్లకు, వ్యాపారాలకు నష్టం తక్కువగా ఉండటంతో పాటు పట్టణ రవాణా సౌలభ్యం కూడా మెరుగవుతుందని, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

## బిచ్యనాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిదడ్డమే లక్ష్యం:సర్పంచ్ రవి నాయక్.



కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక): బిచ్యనాయక్ తండా గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్ హామీనిచ్చారు. సోమవారం బిచ్య నాయక్ తండ గ్రామ పంచాయతీలో మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చదువుకున్న యువ నాయకుడు అధికారంలోకి వస్తే గ్రామాభివృద్ధి ఖచ్చితంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతివీరన్న, వార్డ్ సభ్యులు బాధవత్ మంగీలాల్, ఆంగోత్ శ్రీదేవిసంతోష్, గుగులోత్ రాజేష్, భూక్య నరేష్, లకావత్ కవితసుమన్, సెక్రటరీ నాగార్జున, ప్రభుత్వ అధికారులు, పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.



మహబూబాబాద్, జనవరి 12(నంది పత్రిక):ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. సోమవారం అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (66) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు. బూర్గు పాడు గ్రామానికి చెందిన కొందరు రైతులు బూర్గుపాడు చెరువు అలుగు నుండి ఉయ్యాలవాడ చెరువుకు వెళ్లే గొలుసు కట్టు కాలువను అక్రమంగా ధ్వంసం చేసి కాలువ భూమిని కబ్జా చేశారని, న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. బానోతు మహేష్ అనే బొల్లెపల్లి గ్రామ సర్పంచ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం లేదని కావున తమ గ్రామానికి పంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరారు. చిన్న వంగర గ్రామానికి చెందిన మహిళ గత పది సంవత్సరాల నుండి ఇప్పటి వరకు ధరణిలో కలిగిన సాంకేతిక కారణాల వలన ఎల్ పి ఎస్ ల్యాండ్ పట్టాదారు పాసుబుక్ రాలేదని, తనకు పట్టాదారు పాసు బుక్ మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, మెప్మా ప్రాజెక్ట్, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి.

కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కేసముద్రం పట్టణ కేంద్రంలో వివేకానంద సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయాలన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్క భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి. ఇలాంటి వారు వంద మంది ఉన్నా చాలు ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, భోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు రామడుగు వెంకటాచారి, గాంతి వెంకట్ రెడ్డి, ఓలం వీరభద్రం, మండల ఉపాధ్యక్షురాలు చంద్రకళ, మంగిశెట్టి నాగయ్య, మహమ్మద్ ఖాసిం, బానోత్ సంపత్, సింగంశెట్టి మధుకర్, విహెచ్పి మండల అధ్యక్షులు కంచు సురేందర్, బొళ్లోజు వీరన్న, జంగిటి అనిల్ పాల్గొన్నారు.



## కేసముద్రం మున్సిపాలిటీ మొత్తం ఓటర్లు 15,945



కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల తుది జాబితాను సోమవారం కమిషనర్ టి. శ్రీనివాసరావు ప్రకటించారు. మొత్తం 15945 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7754, స్త్రీలు 8191 మంది ఉన్నారు. మొత్తం 16 వార్డులుగా విభజించగా అత్యధికంగా 15వ వార్డులో 1404 మంది ఓటర్లు, అత్యల్పంగా 14వ వార్డులో 839 మంది ఓటర్లున్నారు. ఇటీవల ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాల మేరకు తుది జాబితాను సోమవారం ప్రకటించారు.

## కాలేజీ నుంచి ఇంటికి వెళుతున్న యువతిపై గ్యాంగ్ రేప్

రాజస్థాన్‌లో ఒక దారుణ సంఘటన చోటు చేసుకుంది. బికనీర్ జిల్లాలో కళాశాలకు వెళుతున్న యువతిని అడ్డగించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆరు రోజుల క్రితం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనవరి 6న యువతి కళాశాలకు వెళుతుండగా ఇద్దరు యువకులు ఆమెను అడ్డగించి బలవంతంగా కారులో ఎక్కించుకుని వెళ్లారు. అనంతరం, కదులుతున్న కారులో ఆమెపై కొన్ని గంటలపాటు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కారు ఒక గ్రామంలోనికి ప్రవేశించగా, స్థానికులకు అనుమానం వచ్చి కారును ఆపి తనిఖీ చేశారు. దాంతో, యువతిని కారులో నుంచి తోసేసి యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. గ్రామస్థులు బాధితురాలి నుంచి వివరాలు సేకరించి, ఆమె కుటుంబానికి సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం.



## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.

**మహబూబాబాద్, జనవరి 12(నంది పత్రిక)**:యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎండి గణపతిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సి, ఎస్టి, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం అయ్యగారిపల్లిలో ఒక్కటి, మహబూబాబాద్ నియోజకవర్గం బొద్దుగొండలో ఒక్కటి మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనాన్ని కోల్పోతున్న పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మొక్కలను పెంచాలి:

## శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు



**భీమవరం (కాళ్ల) (పెదఅమీరం): చీఫ్ బ్యూరో జనవరి 12, నంది పత్రిక** పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు పల్లెవనం అకీరా మియావాకి అటవీ అభివృద్ధి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురాం అన్నారు. సోమవారం కాళ్ల మండలం పెదఅమీరం పంచాయతీ లేఔట్ లోని 25 సెంట్లు ఖాళీ స్థలంలో డ్వామా ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2.52 లక్షల వ్యయంతో పల్లెవనం అకీరా మియావాకి అల్ట్రా హైడెన్సిటీ బ్లాక్ ప్లాంటేషన్ అభివృద్ధికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ నానాటికీ పచ్చదనాన్ని కోల్పోతున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలను పెద్ద ఎత్తున పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిలో భాగంగా నేడు పెదఅమీరం పంచాయతీ లేఅవుట్లో 25 సెంట్లు స్థలం నందు ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 646 మొక్కలను నాటి మియావాకి ఫారెస్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పల్లెవనం నందు అటవీ జాతులు, ఫలాలు అందించే మొక్కలను నాటి పెంచడం జరుగుతుందని తెలిపారు. తద్వారా ప్రాంతమంతా పచ్చదనంతో ఉండటమే కాకుండా స్వచ్ఛమైన వాతావరణం ఏర్పాటు కానున్నదని తెలిపారు. లేఅవుట్ నందు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డాక్టర్ కె సిహెచ్ అప్పారావు, ఏపీడి పి.సుజాత, ఎంపీడీవో జి.స్వాతి, పంచాయతీ సెక్రటరీ కె.నాగేంద్ర కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, పాలకోడేరు సహకార బ్యాంకు చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# పిసిపిఎన్డిటి యాక్ట్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి.

## పోలీస్, మెడికల్ సంబంధిత విభాగాలు నిత్యం తనిఖీలు నిర్వహించాలి.

## ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.

**కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక)**:గర్భస్త పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి సమావేశం సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ చైర్మన్ డాక్టర్ రవి రాథోడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో హాజరై మాట్లాడుతూ మహబూబాబాద్ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎంటిపి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం వంటి విషయాలపైన ఆవేదన వ్యక్తం చేస్తూ, అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని, ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని, పిహెచ్సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, స్వయం సహాయక బృందాలకు క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన ప్రచారం నిర్వహించాలని, అక్రమంగా యాక్ట్ ను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు, కేసులు నమోదు చేయాలని సూచించారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, డీఎస్పీ తిరుపతిరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098, డయల్ 100 కి తెలియజేయాలన్నారు. ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు జిల్లాలో రిజిస్టర్ కానీ సెంటర్లను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిపిఆర్ఓ పి.రాజేంద్ర ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ ఆది అల్లూరి ఎరుకలస్వామి ఆరాధన మహోత్సవాలు





**ఆళ్లగడ్డ (దొర్నిపాడు( జనవరి 12 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడులో వెలసిన శ్రీ ఆది అల్లూరి ఎరుకల స్వామి ఆరాధన మహోత్సవాలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. స్థానిక శ్రీ భవాని సమేత సిద్దేశ్వర స్వామి ఆలయ సమీపంలోనీ ఎరుకల స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి ఆరాధన ఉత్సవాలలో భాగంగా భక్తి పాటలు, జానపద గీతాలు, భజన, కోలాటం కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఎరుకలస్వామిని భక్తితో సేవిస్తే గ్రహ పీడలు, అనారోగ్య సమస్యలు తొలగిపోతాయని, సంతాన భాగ్యం కలుగుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అనంతరం చేరివచిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు సిద్ధి సత్యనారాయణ నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవం కుల, మతాలకు అతీతంగా ప్రజలందరి సహకారంతో ఇంత ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు సిద్ధి సత్యనారాయణ తెలిపారు.



# దుంపగడపలో5 లక్షల వ్యయంతో సర్ అర్థన్ కాటన్ పార్క్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు







**భీమవరం ఆకివీడు (దుంప చీఫ్ బ్యూరో గడప); జనవరి 12, నంది పత్రిక** పిల్లలకు, పెద్దలకు ఉత్సాహాన్ని , ఉల్లాసాన్ని అందించే దిశగా ఆకివీడులో పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు అన్నారుఆకువీడు మండలం దుంపగడప గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన సర్ ఆర్థన్ కాటన్ పార్కును, పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ రెస్టారెంట్ ను రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత పుంగనూరు జాతి గిత్తలతో ఏర్పాటుచేసిన ఎడ్ల బండిని ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సరదాగా కొంతసేపు తోలి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఎన్నో ఒత్తిడిలతో గడుపుతున్న దైనందిన జీవితానికి కొంత ఆటవిడుపు ఉండాలన్నారు. దీని దృష్ట్యా దుంప గడపలో సర్ ఆర్థన్ కాటన్ పార్కును ఆహ్లాదంగా అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. పిల్లలు ఆడుకునేందుకు అనువుగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సెలవ రోజుల్లో కుటుంబ సమేతంగా పిల్లలతో వచ్చి కొంత సమయం పార్కు నందు సేద తీరాలని అన్నారు. ఆకువీడు పట్టణ ప్రజలు పార్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఐ భీమవరం ఎన్టీఆర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజుఆకువీడు మండలం ఐ భీమవరం ఎన్టీఆర్ కాలనీ హౌసింగ్ లేఅవుట్ లో రూ.40 లక్షల విలువ కలిగిన సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, హౌసింగ్ ఏఈ కమలమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో దశల వారీగా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కనుమూరి బాపిరాజు, తహసిల్దార్ ఫరూక్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జుత్తిగ నాగరాజు, పాలకోడేరు సహకార బ్యాంకు చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు..





# ఆళ్లగడ్డలో ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు





## పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, ప్రతినిధి జనవరి 12 నంది పత్రిక** స్వామి వివేకానంద జయంతి, నేషనల్ యూత్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆస్కఅఖిల అనే ప్రోగ్రాంను నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందులో భాగంగా నేషనల్ యూత్ డే సందర్భంగా వివిధ కాలేజీలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు, వ్యాసరచన పోటీలు, ప్రసంగ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన 5 కాలేజీలకు సంబంధించిన వారికీ వ్యాసరచన పోటీలకు ముగ్గురు, ప్రసంగం పోటీలలో ప్రతిభ కనబరచినవారికీ 30 బహుమతులు అందించడం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విద్యార్థిని విద్యార్థులతో వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న టాటా కంపెనీ వారితో మాట్లాడి జాబ్ మేళా నిర్వహించనున్నామన్నారు, ఇందులో కేవలం అమ్మాయిలకే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అబ్బాయిలకు మార్చి నెలలో ఉంటుందని 500 ల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు నిన్న జరిగినటువంటి స్వచ్ఛ కోనేరు స్వచ్ఛ అహోబిలం కార్యక్రమం చూసి ఎంతోమంది ప్రముఖులు, మిత్రులు నాకు ఫోన్ చేయడం జరిగిందని, ఇది చాలా మంచి కార్యక్రమం అని ఇలా ఇంకా ఎన్నో కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో జరుగుతే ఆళ్లగడ్డ అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అనంత, ప్రజ్ఞ, కేవి సుబ్బారెడ్డి, యర్రగుంట్ల ప్రభుత్వ కళాశాలల యాజమాన్యం అనంత రామసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

## గోడ పత్రికను, కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, చీఫ్ బ్యూరో జనవరి 12: నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అపారమైన పశు సంపదకు నిలయం అని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను, కరపత్రాలను సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, శ్రేష్ఠమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, అలాగే ఆశిల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధన రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల కుటుంబాలు పశు సంవర్ధనపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు & గేదెలు, 231.49 లక్షల గొర్రెలు&మేకలు (దేశంలో 2వ స్థానం), 1078.63 లక్షల కోళ్లు (దేశంలో 2వ స్థానం) ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025 సంవత్సరంలో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశు పోషణ ఖర్చుల తగ్గింపు మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన పెంచే లక్ష్యంతో రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ శిబిరాల ద్వారా 10,48,980 పశువులకు పశువైద్య సేవలు అందించడంతో పాటు 5,36,387 మంది పశుపోషకులు లబ్ది పొందారని పేర్కొన్నారు. అదే స్పూర్తితో ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాలలో ముఖ్యంగా పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ (గొర్రెలు, మేకలకు సంవత్సరానికి 4 సార్లు, పెద్ద పశువులకు 2 సార్లు), వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధుల నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పశు పోషకులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా శిబిరాలను నిర్వహించి, పశుపోషకులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా. దామోదర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. సాయి గోపాల్, అసిస్టెంట్ సర్జన్ డా. మురళీ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాకు నిజమైన భాగస్వామి

## నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే

## అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

## బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# కోనసీమలో సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు.

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెంట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్లు కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు.

వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.

అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

# వేములవాడను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

వేములవాడను గొప్ప ఆధ్యా త్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమ వారం రాత్రి భీమేశ్వరసదన్ వద్ద కళావేదికపై అయిదురోజులుగా నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులను, పండితులను ప్రభుత్వ ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు అంతరించి పోకుండా వేములవాడ దేవస్థానంలో ప్రతి ఏటా త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మాదిరిగా అతిపెద్ద దేవాలయమైన వేములవాడలోనూ కళలను ప్రోత్స హిస్తామన్నారు. సాంకేతిక, నిధుల పరంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధిపై ఒక క్యాలెండర్ సిద్ధం చేయాలన్నారు. ఏ సమ యానికి ఏ పని పూర్తవుతుందో రూపకల్పన చేయాలన్నారు. అభివృద్ధి కళ్లకు కనబడే విధంగా ఆలయ రూపురేఖలను 15రోజులకు ఒకసారి బులెటిన్ విడు దల చేయాలనే ఆలోచన ఉందన్నారు. నూతన సాంకేతికతతో నిర్మాణాలు సాగు తున్నాయని, మరో 8మాసాల్లో పూర్తయ్యే విధంగా సిద్ధం చేస్తామన్నారు. ఈసం దర్భంగా ప్రభుత్వ విప్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com